నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం | అక్టోబర్ 11, 2023 | www.navatelangana.com

గౌడ సంఘం భవన నిర్మాణానికి
రూ.కోటి మంజూరుకు మంత్రి కేటీఆర్ హామీ

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జిల్లా కేంద్రంలో గౌడ సంఘం భవన నిర్మాణానికి రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కోటి రూపాయలు నిధులు మంజూరు కు హామీ ఇవ్వడం హర్షించదగ్గ విషయమని జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్, గౌడ జేఏసీ సంఘం నాయకులు బుర్ర రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత సోమవారం జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి కేటీఆర్ జిల్లా కేంద్రంలోని 5వ ఇంక్లైన్ జాతీయ రహదారి వద్ద ఏర్పాటుచేసిన సర్దార్ పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు. గతంలోనే గౌడ సంఘానికి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి 30 గుంటల స్థలాన్ని కేటాయించడం జరిగిందని ఆ స్థలంలో భవన నిర్మాణానికి మంత్రి కేటీఆర్ ను నిధులు కోరగా వెంటనే మంజూరు చేస్తానని,గౌడ కులస్తుల అభివద్ధికోసం కషి చేస్తానని, అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.గౌడ కులస్తుల అభివద్ధికి కషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి బి ఆర్ ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిలకు ఆయన ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు బోనాగాని యాదగిరి గౌడ్, వరంగల్ జేఏసీ కన్వీనర్ చిర్రా రాజు గౌడ్, రాష్ట్ర నాయకులు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్, జిల్లా జేఏసీ నాయకులు తాటి అశోక్ గౌడ్, బుర్ర కుమారస్వామి గౌడ్, శ్రీపతి ప్రభాకర్ గౌడ్, పులి వేణుగోపాల్ గౌడ్, వేముల మల్లేష్ గౌడ్, కోల రాజమల్లు గౌడ్, బత్తిని శివశంకర్ గౌడ్, ఏరుకొండ గణపతి గౌడ్, మాటూరి రవీందర్ గౌడ్, పబ్బ శ్రీనివాస్ గౌడ్, బుర్ర సదానందం గౌడ్, తాళ్లపల్లి స్వామి గౌడ్, కాసగాని దేవేందర్ గౌడ్, బతిని శ్రీహరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

'దళిత బహుజనుల పట్ల ప్రభుత్వానిది మోసం'

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



దళిత బహుజనులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని సిపియుఎస్ఐ జిల్లా కార్యదర్శి వావిలాల లక్ష్మణ్ ఆరోపించారు మంగళవారం జిల్లా కేంద్రంలో ఆయన విలేక రులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో బీఆర్ఎస్ కేంద్రంలో, బీజేపీ ప్రభుత్వాలు ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు అందకుండా ఆయా పార్టీల అనుచరులకే అందేలా చూసు కుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పది ఏండ్ల పరిపాల నలో ప్రజలకు మేలు చేసింది ఏమీ లేదని అన్నారు. రాష్ట్రంలో నిరుపేద ప్రజలు నిరాశ్రయులు గానే ఉన్నారు తప్ప మరి ఏమీ లేదన్నారు. భూపాలపల్లి జిల్లాలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిస్థితి కూడా దయనీయంగా ఉందన్నారు. బీఆరఎస్ లీడర్ల అనుచరులకు అమ్ముకున్నారే తప్ప నిరుపేదలకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అన్యాయం జరిగిందని అన్నారు. దళిత బంధు, గృహలక్ష్మి లోనూ పేదలకు మొండిచేయే చూపించారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందకుండా బీఆర్ఎస్ అనుచరులకు అందుతున్నాయని ఆరోపించారు. దళితులను బీసీలను ఓటు బ్యాంకుకు వాడుకోవ డానికి దళిత బంధు ఆశ చూపారని అన్నారురు. కుల సంఘాలకు ప్రతి ఒక్కరికి డబ్బు రూపంలో ప్లాట్ల రూపంలో ఓట్లు దండుకోవడానికి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. పేదల బ్రతుకులు మారాలంటే అది ఎర్రజెండాతోనే సాధ్యమని అన్నారు. మారోజు వీరన్న ఆశయం దళిత బహుజన రాజ్యాధికారం ద్వారానే సాధ్యమని లక్ష్మణ్ తెలిపారు. దళిత బహుజనులంతా ఏకమై ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.

యువ కౌలు రైతు ఆత్మహత్య బాధాకరం

మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు
కౌలు రైతును నిండా ముంచిన కాలేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్
కౌలు రైతు కుటుంబాన్ని తక్షణమే ఆదుకోవాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు



కాళేశ్వరం ప్రోజెక్ట్ మంథని నియోజకవర్గ రైతుల పాలిట శాపంలా మారింది..ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మేడిగడ్డ ప్రోజెక్ట్ బ్యాక్ వాటర్ వలన పంటలు అధిక మొత్తం లో నష్టానికి గురయ్యారు. వివరాల్లోకెళ్తే .. మంథని మండలం ఎగ్లాస్ పూర్ (నెల్లి పల్లె) గ్రామానికి చెందిన కటుక అశోక్ – సంగీత దంపతులు అప్పు చేసి రెండెకరాల భూమి కౌలుకు తీస్కొని సాగు చేస్తుండగా అకాల వర్షాల వలన మేడడిగడ్డ ప్రోజెక్ట్ బ్యాక్ వాటర్ వలన గోదావరి నది ముంపుకు గురై పంట పూర్తిగా నష్టపోవడం జరిగింది. కాయ కష్టం చేసి పంట చేతికి అందే సమయం లో నష్ట పోవడం బాధాకరమని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఈ ఆత్మ హత్య ప్రభుత్వ తప్పిదం వల్లే జరిగిందని, ప్రభుత్వం వెంటేనే స్పందించి బాధిత కటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం బాధిత కౌలు రైతు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు అన్నారం బ్యారేజీ బ్యాక్ వాటర్ ముంపుతో ఓ యువ కౌలు రైతు దంపతుల నిండు ప్రాణాలను బలిగొన్న సంఘటన పెద్దపల్లి జిల్లా మంథని మండలంలో చోటు చేసుకుందన్నారు. రెండు ఎకరాల పత్తి పంట, మూడు ఎకరాల వరి పంట నష్టపోవడంతో మనస్థాపానికి గురైన మంథని మండలం ఎగ్లాస్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని నెల్లిపెల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు దంపతులు కటుకు అశోక్– సంగీత పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డారని అన్నారు. వారికి ఐదు సంవత్సరాల కుమారుడు (సాయి), నాలుగు సంవత్సరాల కుమార్తె (సనా) ఉన్నారని, ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

పత్తి పంటను పరిశీలన

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని రాపల్లికోట గ్రామంలోని పత్తి పంటను మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ మంగళవారం పరిశీలించారు. పత్తిలో తెల్లదోమ, పచ్చ దోమ ఉద్రితిని గమనించి రైతులకు పలు సూచనలు చేశారు. తెళ్ళదోమ నివారణకు అసితమెప్రిడ్, పైరిప్రిగ్జినజోల్, డయాఫెంతురాన్ అనే మందులను 2 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వరంగల్
బుధవారం | అక్టోబర్ 11, 2023 | www.navatelangana.com

చెక్కుల పంపిణీలో అన్యాయం జరిగిందని రైతుల ధర్నా



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చింతనెక్కొండలో పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీలో పలు అవకతవకలు జరిగాయని పలువురి రైతులకు తీరని అన్యాయం జరిగిందని మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ పంట కోల్పోయిన వారికి కాకుండా నష్టం జరగని వారికి అధికారులు ప్రభుత్వం చెక్కులను అందించారని తమకు అన్యాయం చేశారని ఆరోపించారు. వెంటనే జాబితాను పునరుద్ధరించి అర్హులకు సైతం చెక్కులను అందించాలని డిమాండ్ చేశారు.

సీసీ రోడ్డు వేయాలని జీపీలో వినతి



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ గ్రామపంచాయతీలోని 14 వ వార్డులోని సూర్య థియేటర్ వెనుక టీచర్స్ కాలనీ 30 సంవత్సరాల క్రితం ఏర్పాటైన టీచర్స్ కాలనీ, బీసీ కాలనీవాసులకు సిసిరోడ్డు సౌకర్యం కల్పించాలని మంగళవారం గ్రామ పంచాయతీలో వినతి పత్రం అందించారు. గ్రామపంచాయతీలో అప్రూవ ల్ ప్రకారం ప్రస్తుతం వాడుకలో ఉన్న ఫార్మేషన్ రోడ్డునే సిసి రోడ్డు గా వేయాలని మంగళవారం నాడు టీచర్స్ కాలనీవాసులు నెక్కొండ గ్రామ పంచాయతీ సెక్రటరీ సదానందంకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ కాలనీ సభ్యులు పరికిపండ్ల వేణు, గాజులమల్లయ్య, ఉడుగుల వెంకటేశ్వర్లు, కుడికాల వెంకటేశ్వర్లు, ఆర్. సదయ్య, ఎం రాజేశ్వర్, కుడికాల రఘు, కొల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని అన్నిపార్టీలు పాటించాలి

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య**





నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల ప్రవర్తన నియమావళిని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కాలెక్టరేట్ సమావేశ మందిరంలో డీసీపీ రవీందర్‌తో కలసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో ఓటర్లజాబితా, ఎన్నికల నియమావళిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 4న ఓటరు తుది జాబితాను ప్రచురించడం జరిగిందన్నారు. జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాలలో మొత్తం 7 లక్షల 33 వేల 454 మంది ఓటర్లు, 590 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, ఓటరు జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఫారం-7 ద్వారా దరఖాస్తూ చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నికల నియమావళిని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఉల్లంఘనకు పాల్పడరాదని తెలిపారు. అన్నిపోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి లో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలు తమ ప్రచార వివరాలను తెలియజేయాలని తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని, ఎన్నికలకు సంబంధించిన ఉల్లంఘనలు, సందేహాలు ఉంటే సంప్రదించాలని అన్నారు. కంట్రోల్ రూమ్ వివరాలను మీడియా ద్వారా ప్రజలందరికీ తెలిసేవిధంగా విస్తృత ప్రచారం చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆస్తులపై ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలు ఉండరాదని తెలిపారు.

ఓటరు జాబితాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందించడం జరుగుతుందని, ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికలకు సంబంధించి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టే ముందు సంబంధిత ఎన్నికల అధికారుల అనుమతులు తప్పనిసరిగా పొందాలని తెలిపారు. అసంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి కి 40 లక్షల రూపాయల వరకు ఖర్చు పరిమితి ఉందని, ఖర్చుచేసే ప్రతి పైసా ప్రత్యేక బ్యాంక్ అకౌంట్ తీసి అందులోనుండే ఖర్చు చేయాలన్నారు. ఎన్నికల ఖర్చుల పుస్తకాన్ని నిర్వహించాలని తెలిపారు. రిజిస్టర్లో బ్యాంకు ఖాతాల ద్వారా జరిగిన జమలు, ఉపసంహరణలు, నగదు లావాదేవీలు ఖర్చుల రశీదుల వివరాలు పూర్తిగా నమోదు చేయాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోని సహాయ ఎన్నికల పరిశీలకులు షాడో రిజిస్టర్లో నమోదు చేస్తున్న లెక్కలతో సరి చూసుకోవాలని అన్నారు.

ఎన్నికల ప్రచార అనుమతుల కొరకు కలెక్టరేట్లో నెలకొల్పిన సువిధ సెల్‌కు లిఖితపూర్వకంగా కనీసం 48గంటల ముందు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అన్ని అనుమతులు సువిధ ద్వారానే జరుగుతాయన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించినట్లు సమాచారం ఉంటే ఫోటోలు, వీడియోలను ఈసిఐ కల్పించిన సి-విజిల్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. ఎన్నికల ప్రసార ప్రకటనలను జిల్లాస్థాయిలో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుండి ముందస్తు ధ్రువీకరణ పొందాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో డిసిపి రవీందర్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి సంజీవ్ రెడ్డి, ఆర్డీఓ వాసు చంద్ర, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం చెక్కులను తక్షణమే అందించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

గత ఆరు నెలల క్రితం పంట నష్టపరిహారం ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు కూడా నష్టపరిహారం ఇవ్వడం లేదని, తక్షణమే పంట నష్టపరిహారం చెక్కులను అందించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఆయా గ్రామాల్లో మొక్కజొన్న, వరి, పత్తి రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారన్నారు. తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం చెక్కులను వ్యవసాయ శాఖఅధికారులు రైతులదగ్గరికి వెళ్లి వారికి పరిహారం అందించాల న్నారు. ఆయనతో పాటు ఆ పార్టీ మండల ఉపాధ్యక్షులు సురేందర్‌రావు, కిసాన్ సెల్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్, సీనియర్ నాయకులు కంటెం సుధాకర్, కందికట్లఅశోక్, మంగనాయక్, యాకోబ్ బోట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జనసేనకు ప్రజలు అండగా నిలవాలి

నవతెలంగాణ-నెక్కొండ

జనసేన పార్టీ ప్రజాసేవ ,పోరాటం, సామాన్యుల కోసం పుట్టిందని సామాన్యులకు భరోసానిచ్చే పార్టీకి అండగా ప్రజలు నిలువాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మెరుగు శివకోటియాదవ్ అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు ఊడుగుల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సాగినజనంతో జనసేన- ప్రజాబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టి కార్యకర్తలతో కలిసి శివకోటి యాదవ్ ప్రచారం నిర్వ హించారు. అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ తరుపున నర్సంపేట నియో జవర్గంలో పోటీ చేస్తున్న తరుణంలో ప్రచారంలో శివకోటి పాల్గొని ప్రజలకు జనసేన సిద్ధాంతాలను చెబుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఓర్సు రాజేందర్, ఎలబోయిన డేవిడ్ రాజ్, రోడ్డ శ్రీకాంత్, బొబ్బ పథ్వీరాజ్, గద్దల కిరణ్, టేకుల రవి, రణదీప్, అభిషేక్, రవికిరణ్, అరుణ్, హర్షవర్ధన్,రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అరూరికి మున్నూరుకాపు, ముస్లీంల మద్దతు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల మున్నూరుకాపు కులసంఘం, పర్వతగిరి ముస్లీంలు ఎమ్మెల్యే అరురికి పూర్తి మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ను హన్మకొండ ప్రశాంత్‌నగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నార న్నారు. తెలంగాణ రాష్ట్రఏర్పాటు నుండి నేటి వరకు రాష్ట్రంలో చేప ట్టిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలే ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు. పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగానిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్, పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతీ సోమేశ్వర్ రావు, ఎంపిటిసి మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు డాక్టర్ ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి బైరు రాజు, బుక్క కుమారస్వామి, బక్కి రాజు, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, గొల్లం రవి, బక్కీ సంజీవ, బక్కి శ్రీనివాస్, పిట్టల రంజిత్, బక్కి యాకయ్య, ముస్లీం మైనార్టీలు సెల్ అధ్యక్షుడు మహ్మద్ అఫ్జల్ , ముస్లింలు తదితరులు ఉన్నారు.

మా భూమిని మాకు ఇప్పించండి సారూ

- **అన్నారం షరీఫ్‌లో బాధితుల ఆవేదన**



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామ శివారు చెరువు మత్తడి క్రింద సర్వే నెంబర్, 109/ఏ/2 లో గల ఒకఎకరం భూమిని అన్నారం షరీఫ్ గ్రామ ముదిరాజ్ కులానికి చెందిన రంపే పుల్లయ్య కు పట్టా నెంబర్ 133 ద్వారా 1995లో పట్టా దార్ పాసుపుస్తకం ఇవ్వడం జరిగింది. అప్పటి నుండి ఆ భూమిని తన ముగ్గురు కుమారులు రంపే యాకనర్సయ్య, కొమ్మాలు, సోములుతో కలిసి వ్యవసాయం చేసుకుంటూ జీవనభృతి పొందుతున్నారు. గత కొద్ది సంవత్సరాల క్రితం పట్టాదారు రంపేపుల్లయ్య మరణించగా, కొడుకు సోములు తన వాటా భూమిని వారసత్వంగా 109/ఏ/2 గా 13 గుంటలు పట్టా నెంబర్ 465తో పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయడం జరిగింది. ఆ సమయంలోనే పెద్ద తండా, అన్నారంషరీఫ్‌కు చెందిన అధికారపార్టీ నాయకుల కన్ను ఆ భూమి మీద పడి అమ్మమని పట్టాదారున్ని అడగగా అమ్మనని చెప్పడం తో ఎలాగైనా భూమి దక్కించుకోవలనుకున్న సదరు నాయకులు వాళ్ళ అధికారాన్ని అడ్డుపెట్టుకుని మండల స్థాయి రెవెన్యూ అధికారులను మేనేజ్ చేసి ధరణి లో నమోదు కాకుండా, కొత్త పట్టాదారు పసుపుస్తకం రాకుండా చేసి, పట్టాదారులను బెదిరిస్తున్నారని ఆ భూమిలో పెద్దతండా, అన్నారం షరీఫ్‌కు చెందిన నాయకులకు కొంత భూమి ఇస్తే భూమి పట్టా చేయిస్తామని లేకుంటే పట్టకానివ్వమని బెదిరింపులకు గురి చేస్తున్నారని బాధితులు వాపోయారు. బాధితులు న్యాయం కోసం హైకోర్టు కు వెళ్లగా నాలుగు వారాలలో వారి భూమిని వారికి చూపించి హద్దులు వేయాలని ఆర్డర్ ఇవ్వగా అప్పటి తహశీల్దార్, అధికార పార్టీ నాయకుల కొమ్ము కాస్తూ కాలయాపన చేసి ఆ భూమి బాధితులది కాదని వెల్లగొట్టడం జరిగింది. బాధితులు,అధికారులకుఅక్రమంగా తమ భూమిని ఆక్రమించి బిల్డింగు నిర్మిస్తున్నారని భూ బాధితులు మంగళవారం ధర్నాకు దిగారు. తమ భూములు తమకే ఇప్పించాలని తమకు న్యాయం జరిగేవరకు పోరాటం కొనసాగిస్తామని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అసలు కొసమెరుపు ఏమిటంటే కోర్ట్ లో కేసు ఉండగా భవన నిర్మాణం చేయడం చట్ట విరుద్ధమే కదా! ఒకవేళా ఆ భూమి ప్రభుత్వ భూమి అయిన భవన నిర్మాణానికి రెవెన్యూశాఖ నుండి ఆ భూమి కేటాయించినప్పుడు అది అక్రమ నిర్మాణము కిందకే వస్తుంది కదా! ప్రభుత్వ భూమి కబ్జా చేసినట్టే అవుతుంది.ఒకవేళ కోర్టు తీర్పు బాధితులకు అనుకూలంగా వస్తే భవన నిర్మాణానికి ఖర్చు చేసిన ప్రజా ధనం వధానే కదా అని స్థానిక ప్రజలు అనుకోవడం కొసమెరుపు.

ఈ విషయంపై స్థానిక తహశీల్దార్ టి.వెంకటస్వామిని మంగళవారం 'నవతెలంగాణ' వివరణ కోరగా సంబంధిత బాధితులు కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయాల్లో ఫిర్యాదు చేశారని,ఇందుకు సంబంధించిన భూమి స్వబావం కోసం డిస్ట్రిక్ట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారికి సర్వే కోసం పంపినట్లు ఆయన తెలిపారు.

14న అఖిలపక్ష పార్టీల రాస్తారోకో

నవతెలంగాణ-పర్వతగిరి

ఈనెల 14న రాష్ట్రంలో నాలుగు రహదారులపై నిర్వహించే అఖిల పక్ష పార్టీల రాస్తారోకోను జయప్రదం చేయాలని టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలిశాల రాజేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ తెలంగాణ జన సమితి , కాంగ్రెస్, బీఎస్పి, సిపిఐ, సిపిఎం, న్యూ డెమోక్రసీ, ప్రజా పందా, పార్టీలు తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ పిడీఎస్‌యు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు తెలంగాణ ఉద్యమకారులు పాల్గొనాలని ఖమ్మం-వరంగల్ హైవే ను దిగ్బంధం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ నియోజకవర్గ నాయకులు పసునూరి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఐ ఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలి

- **మాజీ మంత్రి, తూర్పు కాంగ్రెస్ నాయకురాలు కొండా సురేఖ**



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ ఇచ్చింది తల్లి సోనియాగాంధీ అని ఆమె రుణం తీర్చుకోవాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండా సురేఖ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం 24 డివిజన్ మట్టెవాడలో సిటీ మహిళా ప్రెసిడెంట్ నారగోని స్వప్నమురళీగౌడ్ ఆధ్వర్యంలో సుమారు 200మంది మహిళలు, పురుషులు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కొండా సురేఖ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఎస్పీ వరంగల్ జిల్లా మహిళా కన్వీనర్ సోమ లక్ష్మి బీఎస్‌పికి రాజీనామా చేయగా 42వ డివిజన్ మహిళ ప్రెసిడెంట్‌గా 24వ డివిజన్ మహిళ అధ్యక్షురాలు పెసరు అరుణ, సిటీ మహిళా ప్రెసిడెంట్ నారగోని స్వప్నల ఆమె చేతుల మీదుగా ఆర్డర్‌కాపీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ఒక అవకాశం ఇద్దామని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆరు పథకాలను ప్రవేశపెడతామని హామీ ఇచ్చారు. మహిళలకు రూ. 2500, రూ.500 గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం, రైతు భరోసా ప్రతిఏటా రూ.15,500, కౌలురైతులకు రూ. 12వేలు, వ్యవసాయ కూలీలకు వరిపంటకు రూ. 500 బోనస్, గృహలక్ష్మి ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లులేనివారికి ఇంటి స్థలం రూ.5 లక్షలు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటిస్థలం, యువవికాసం విద్యార్థులకు రూ.5 లక్షల విద్య భరోసాకార్డు, ప్రతీ మండలంలో ఇంటర్నేషనల్ స్కూలు, చేయూత రూ.4వేలు నెలసరి పెన్షన్, రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీబీమా అని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సకినాల రజనీకాంత్, నల్గొండ రమేష్, పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, నారగోని మురళి గౌడ్, కత్తెరసాల వేణుమాధవ్, కత్తెరసాల శ్రీధర్, గొండు శ్రీను, కష్ణ, షేర్ల కిషోర్, మడిపెల్లి కష్ణ, సందీప్, సంపత్, వసీం, వినోద్, దాసరి రాజేష్, దొంతుల రాజేష్, అరవింద్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక చట్టాలను పూర్తిగా రద్దు చేయాలి : ఎస్‌కేఎం



నవతెలంగాణ-కాశిబుగ్గ

కార్పోరేట్లకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టే మూడు నల్ల చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం శి వనగర్ ఏసీరెడ్డి నగర్‌లోని కుసుమ రఘునాథ్ భవన్‌లో సం యుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా హరిత విప్లవ పితామహుడు, రైతు శ్రేయోభిలాషి డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కు నివాళులు అర్పించారు. అనంతరం ఏఐకెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగలసాగర్, రైతు సం ఘం రాష్ట్ర కార్యదర్శి పాశ్య పద్మ, ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి పెద్దారపురమేష్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మా మిడాల బిక్షపతి రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడీ శ్రీనివాస్‌లు మాట్లాడుతూ వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తుల నుండి కాపాడుకోవడానికి రైతుపండించిన పంటలకు కనీ సం మద్దతు గ్యారెంటీ చట్టాన్ని చేసి వ్యవసాయరంగాన్ని కాపాడాలన్నారు. రైతు వ్యతిరేకచట్టాలను రద్దు చేయడంతో పాటు జాతీయవిద్యుత్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవా లన్నారు. రైతు పండించిన పంటకు కనీసం మద్దతు ధర చ ట్టాన్ని చేయడానికి రైతు సంఘాలతో చర్చించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన ప్రధాని మోడీ మోసానికి పాల్పడ్డారని మండి పడ్డారు. మధ్యప్రదేశ్ లోని మందసౌర్ మార్కెట్‌లో రైతుల ను కాల్చిచంపిన బీజేపీఫాసిస్ట్ పాలనను వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా రైతాంగం, రైతు సంఘాలు 14నెలల పాటు రోడ్ల పై బైఠాయించి చేసిన ఉద్యమం ప్రపంచ చరిత్రలో నిలిచిందని, ఈఉద్యమం అనేక రైతాంగ పోరాటాలకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని అన్నారు. ప్రధాని మోడీ మోసపూరిత విధానాలను ఎండబెడుతూ నవంబర్ 26, 27,28 తేదీల్లో మరో రైతాంగ పోరాటానికి శ్రీకారం చుట్టాలని ఎస్ కేయం నిర్ణయించినట్లు వారు తెలిపారు.

ఎస్‌కెఎం జిల్లా కన్వీనర్ల ఎంపిక .....

రైతు సంఘాల జిల్లా సదస్సు అనంతరం సంయుక్త కిసాన్ మోర్చా వరంగల్ జిల్లా కన్వీనర్లుగా ఈసంపల్లి బాబు, కుసుమ బాబురావు, వీరగోని శంకరయ్య, రాచర్ల బాలరాజు, ఓదెల రాజన్న, భూక్య సమ్మయ్య, మంద రవి లతోపాటు ఇతరసంఘాల బాధ్యులను కలుపుకొని నూతన కమిటీని ఎన్నుకున్నారు. రైతు సంఘాల వరంగల్ జిల్లా బాధ్యులు కష్ణారెడ్డి, ఇ స్మాయిల్, బాలరాజు, శంకరయ్య, రాజన్నల అధ్యక్షతన జరిగిన ఈసదస్సులో ఎస్కేయు రాష్ట్ర నాయకులు మూడు శోభ న్‌నాయక్, జిల్లా నాయకులు నాగెల్లి కొమురయ్య, నెట్టెం నా రాయణ, కోరబోయిన కుమారస్వామి, సంగతి మల్లికార్జున్, ఊరటి హంసల్‌రెడ్డి, పీరయ్య, సారంగపాణి, నగేష్, ప్రేమ లత, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా పోలీసుల తనిఖీలు





నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ ఆదేశాల మేరకు వరంగల్ ఏసిపి బోనాల కిషన్ సూచనలతో డివిజన్ పరిధిలోని మట్టెవాడ, ఇంతేజార్ గంజ్, ఆజంజాహి మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ల పరిధిలో సిఐల ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తెలంగాణ అసెం బ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్ని కల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో పెట్టుకొని ధన ప్రవాహాన్ని అడ్డుకొనడంలో భాగంగా నగరం పరిధి లోని ఎంజీఎం, పోస్ట్ ఆఫీస్ ,పోచమ్మ మైదాన్, రైల్వే స్టేషన్, వెంకట్రామ జంక్షన్, కాశిబుగ్గ, కరీమాబాద్, కిల వరంగల్, నాయుడుపంపు వద్దపోలీసులు రహదారులపై వెళ్లే బస్సులను కారులను, ఆటోలను ఆపి సోదాలను నిర్వహించారు. ఈ సోదాలలో మట్టెవాడ, ఇంతజార్గంజ్ మిల్స్‌కాలనీ సిఐలు ఎన్.వెంకటేశ్వర్లు,సురేష్,శ్రీనివాస్ ఎస్సైలు,పోలీసులు పాల్గొన్నారు.

నెక్కొండ : ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో నెక్కొండ శివారులోని చింతనెక్కొండ క్రాస్‌రోడ్డు, చంద్రుగొండతో పాటు ప్రదేశాలలో మంగళవారం నెక్కొండ ఎస్ఐ షేక్‌జానీపాషా ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు చేపట్టారు. సిబ్బందితో కలిసి వాహనాలను పరిశీలించి వివరాలను సేకరించారు. బస్సులు, కారులు, ఆటోలను అణువణువు పరిశీలించి పంపించారు.

పార్టీ గద్దెలకు రంగు, వాల్ పోస్టర్ల తొలగింపు

ఎన్నికల కోడ్ కూసిన వెంటనే నెక్కొండ గ్రామపంచాయతీ సిబ్బంది పార్టీ గద్దెలకు, గొడవలపై రాతలకు చెరిపివేశారు. నెక్కొండలోని పలు వీధుల్లో ప్రచారానికి వినియోగించిన ఫ్లెక్సీలను, వాల్ పోస్టర్లను తొలగించారు.

పరకాలలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

- **టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్య**



నవతెలంగాణ-గీసుగొండ

పరకాలకు కొండా మురళి వస్తున్నాడు ఇక పరకాలలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్య అన్నారు. మండలంలోని కోటగండి మైసమ్మ దేవాలయం వద్ద వంచనగిరి సర్పంచ్ రజితసారంగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సౌజన్యమాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్యపడవద్దని కొండా మురళీ పోటీ చేస్తారని ఇక పరకాలలో కొండా ముందు చల్లా అరాచకాలు సాగవని అన్నారు. గృహలక్ష్మి, దళిత బం ధు ఇవన్నీ ఎలక్షన్‌స్టంట్‌లో భాగమేనని ఎలక్షన్‌కోడ్ రావడంతోనే ప్రజలకే అర్థమైందని బీఆర్ఎస్‌కు ప్రజలే బుద్ధి చెపుతారన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ మని గోపాల్, రాజు పాల్గొన్నారు.

తూర్పు ఎంసీపీఐ(యు) అభ్యర్థిగా సుంచు జగదీశ్వర్

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పు ఎంసీపీఐ (యు) నియోజకవర్గం శాసనసభ అభ్యర్థిగా సుంచు జగదీశ్వర్ని ప్రకటించడాన్ని స్వాగతిస్తూ అభ్యర్థి సుంచు జగదీశ్వర్‌కు పూలమాలలు వేసి మంగళవారం స్థానిక ఓంకార్ భవన్ లో ఎంసీపీఐ నాయకులు సాధారంగా అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన అభ్యర్థిగా కార్మిక కర్షక కష్టజీవుల గొంతుకగా సుంచు జగదీశ్వర్ గెలవాలని ఆకాంక్షించారు. వరంగల్ తూర్పు ఎంసిపిఐ (యు) అభ్యర్థి సుంచు జగదీశ్వర్ మాట్లాడుతూ నా అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిన పార్టీ రాష్ట్ర జిల్లా నాయకత్వానికి బిఎల్ఎఫ్ భాగస్వాములకు కతజ్ఞతలు తెలిపారు. నన్ను గెలిపిస్తే శ్రమజీవుల పక్షాన వుండి పేదల సమస్యలు ఎజెండాగా తీసుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని మోడల్ అభివద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద రవి, జిల్లా కమిటీ సభ్యులు ఐతం నాగేష్, మహమ్మద్ ఇస్మాయిల్, పరిమళ గోవర్ధన్, రాజు, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ప్రత్యేక వైద్యసేవలు : డీఎంహెచ్‌వో



నవతెలంగాణ-మట్టెవాడ

ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళ క్లినిక్లను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరచాలని డీఎంహెచ్‌వో డాక్టర్ కాజీపేట వెంకటరమణ అన్నారు. జిల్లాలో ప్రతి మంగళవారం మహిళల కొరకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మహిళ క్లినిక్ పనితీరును పరిశీలించడంలో బాగంగా మంగళవారం జిల్లా పరిధిలోని చెన్నరావుపేట, సంగెం పీహెచ్‌సీల పరిధిలోని గవిచర్ల, నెక్కొండ, అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు, ప్రజలకు అందుతున్న వివిధ ఆరోగ్య సేవలును పరిశీలించారు. చెన్నారావుపేట పీహెచ్‌సీలో మహిళా ఆరోగ్య క్లినిక్ పనితీరును మహిళలకు అందుతున్న ఆరోగ్య సేవలను అక్కడికి వచ్చిన మహిళల ద్వారా అడిగి తెలుసుకున్న ఆయన వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలకు వారి ఆరోగ్య సమస్యలపైన తగు సలహాలు సూచనలు ఇవ్వడం చేయాలని అన్నారు. ప్రజలకు అందుతున్న వివిధ ఆరోగ్య కేంద్రాల పనితీరును మెరుగు పరచాలని ముఖ్యంగా గర్భిణీ, శిశు సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ప్రజలకు త్వరతగతిన చికిత్స అందించాలని, అవసరం ఉన్నవారికి రక్త పరీక్షలు నమూనాలు సేకరించి టీహబ్‌కు పంపించాలని, వారికి ఆరోగ్య కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని, ఆదేశించారు. ప్రతిమంగళవారం ఆరోగ్యం మహిళక్లినిక్‌ల ద్వారా మహిళలకు వ్యాధి నిర్ధారణ, మందులు ఉచితంగా అందజేస్తారని, ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలను నివృత్తి చేసుకోవడం కొరకు, ఆరోగ్యం క్లినిక్‌లను సందర్శిం చాలని, ఈ క్లినిక్ ద్వారా, నోటి, రొమ్ము, లైంగిక, మూత్ర సంబంధమైన వ్యాధులు, ఋతుస్రావ సమస్యల, మెనూపాజ్ నిర్వహణ, గర్భాశయ క్యాన్సర్ లక్షణాలను గుర్తించవచ్చని, సూక్ష్మ పోషక లోపాలను, శరీర బరువు నిర్వహణ సేవలను పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీల సిబ్బంది పాల్గొన్నారు.

డీటీఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నెక్కొండ

ఈనెల 15 నుండి మహబూబ్‌నగర్ జిల్లా అన్నపూర్ణ గార్డెన్ లోని జరిగే డీటీఎఫ్ 5వరాష్ట్ర వైజ్ఞానిక రజతోత్సవ మహాసభలు విజయవంతం చేయాలని రాష్ట్ర కౌన్సిలర్ బానోత్ జాన్‌నాయక్ కోరారు. నెక్కొండ జెడ్పీహెచ్ఎస్‌లో సంఘ నాయకులతో కలిసి మహబూబ్ నగర్ జిల్లాలో అన్నపూర్ణ గార్డెన్ జరిగే మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన ఐఆర్ 5 శాతంను కనీసం 15శాతంకు పెంచాలని, ప్రమోషన్లతో కూడిన బదిలీలను జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ మండల అధ్యక్షులు భూక్యా బాలాజీ, ముడుసు నరసయ్య, ఇమ్మానుయేల్, శ్యామ్ సుందర్, సత్యనారాయణ, ఉపాధ్యాయని, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఆయా గ్రామాల్లో పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు విస్తతంగా ప్రచారం కొనసాగించారు. పర్వతగిరి కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టో లో పొందుపరిచిన ప్రధాన ఆరుగ్యారెంటీ పథకాలను ప్రజలకు, కార్మికులకు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పర్వత గిరి పట్టణ అధ్యక్షుడు కూసం రామ చందర్, సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్ రావు, నాయకులు సునీల్‌రావు, కంటెం సుధాకర్, మేచినేని మాధవరావు, బూత్ కన్వీనర్ పోకల శంకర్, గుగులోతు భాస్కర్, వెంకటస్వామి, సీనియర్ నాయకులు మల్లేశం, నూనె శంకర్, వెంకన్న, పిట్టల సుశీల, కనకమ్మ పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం మహిళా సదస్సులు



నవతెలంగాణ-భీమదేవరపల్లి

నవంబర్ 3, 4 తేదీల్లో వ్యవసాయ కార్మిక సంఘం మహిళా సదస్సులు హనుమకొండలో నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు అన్నారు. మండలంలోని ముల్కనూరులో వ్యవసాయ కార్మిక సంఘం మండల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. చేసిన పనికి సకాలంలో బిల్లులు రావడం లేదన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికసంఘం సదస్సులో మహిళల సమస్యలు హక్కులు, ఆయా గ్రామాల్లో మహిళలకు జరుగుతున్న అన్యాయాలను చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆజ్మీర బిక్షపతి, సన్నీల లక్ష్మి, గజ్జల కొమరమ్మ, గూళ్ళ లక్ష్మి, దొండ ఎల్లమ్మ, సన్నిళ్ళ కొమరయ్య, తిరుపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ- సువిధ యాప్‌తో అనుమతులు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాక్



నవతెలంగాణ-సుబేదారి

ఎన్నికల ఫిర్యాదులు,అనుమతులు, నామినేషన్ ప్రక్రియలను సులభతరం చేసేలా సీ-విజిల్, ఈ-సువిధ యాప్‌లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర సిక్తాపట్నాయక్ పేర్కొన్నారు. ఈ-సువిధ యాప్ ద్వారా పార్టీ సమావేశాలకు సంబంధించి ముందస్తు అనుమతులను పొందవచ్చని, అదే విధంగా నామినేషన్ కూడా ఈ-సువిద యాప్ ద్వారా వేసే అవకాశాన్ని ఎన్నికల కమీషన్ కల్పించదని పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయపార్టీ ప్రతినిధులతో కలెక్టర్ మాట్లాడుతూ పొలిటికల్ పార్టీలకు చెందిన వారు వారి బూత్ స్థాయి ఏజెంట్ల వివరాలను సమర్పించాలని కోరారు. ప్రచారాలను ఎప్పటికప్పుడు కమిటీల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్‌యాజమాన్యాలు వారి ద్వారా పోలిటికల్ పార్టీలకు సంబంధించిన పోస్టర్ నుండి పాంప్లెట్ వరకు ప్రింటింగ్ చేసే ప్రతిదానిపై ప్రెస్ పేరు, సెల్‌ఫోన్ వివరాలను తప్పక అచ్చువేయాలని, ఆ దిశగా స్ప ష్టమైన ఆదేశాలను ప్రింటింగ్ ప్రెస్‌లకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, మంచినీరు, టాయిలెట్, షామియానా, వికలాంగుల కొరకు ర్యాంపులు వీల్ చైర్ మొదలగు మౌళిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులపై వాల్ రైటింగ్, పోస్టర్లు, హోర్డింగులు, బ్యానర్లు 24 గంటల్లోపు, అన్ని పబ్లిక్ స్థలాల్లో ఉన్న వాటిని 48 గంటల్లో, ప్రైవేట్‌లో ఉన్నవాటిని 72గంటల్లోపు తొలగించాలని ఆదేశించారు. వెబ్‌సైట్‌లోరాజకీయ నాయకుల ఫోటోలు తొలగించాలన్నారు. ప్రభుత్వ వాహనాలు రాజకీయ అవసరాలకు వాడరాదని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, ట్రైని కలెక్టర్ శ్రద్ధ శక్ల, డీసీవో నాగేశ్వరావు, కాంగ్రెస్ నుంచి ఈవీ శ్రీనివాస్‌రావు బీజేపీ సత్యనారాయణ, శ్రీనివాస్, బీఆర్ఎస్ నాగేశ్వరరావు, ఏనుగుల రాంప్రసాద్, టీడీపీ శ్యామ్, లక్ష్మణ్, బీఎస్పీ మని, సీపీఎం ప్రభాకర్ రెడ్డి, ఎంఐఎం ఫయాజుల్లా, వైస్సార్‌సీపీ రజనీకాంత్ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలను పాటించాలి : ఎంపీడీవో



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలను పాటించాలని ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం అధికారులకు, వివిధ పార్టీలకు చెందిన నాయకులకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలైనందున రాజకీయ పార్టీలకు చెందిన బ్యానర్లు, హోర్డింగులు, పోస్టర్లు, కటౌట్లు బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు కల్లా పూర్తిగా తొలగించుకోవాలన్నారు. ప్రైవేటు ఇంటి గోడలపై రాసిన వాల్ రైటింగ్లను ఈనెల 12 లోపు మలిపివేయాలని, ఇంటి ఓనర్లతో ఒప్పంద పత్రం సమర్పించాలని, వాల్ రైటింగ్ అలాగే కొనసాగిస్తే పార్టీ అభ్యర్థి ఖర్చులో జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రచారంలో భాగంగా వాహనాలకు రిటర్నింగ్ అధికారి నుండి, మైకు పర్మిషన్ ఎస్సై నుండి, సమావేశాలకు ఏసీపీ నుండి అనుమతి పొందాలని సూచించారు. ఎస్సై దేవేందర్ మాట్లాడుతూ ఎవరు కూడా ఇతర పార్టీలను దూషించడం చేయవద్దని, వ్యక్తిగత విషయాలను ప్రస్తావించవద్దని, సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు పోస్టులు చేస్తే కేసులు నమోదు చేస్తామని, బైండోవర్ కూడా చేస్తామని హెచ్చరించారు. యువత ఇలాంటి విషయాల్లో జోక్యం చేసుకోని తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీఓ రంజిత్, ఏఆర్ఐ హుస్సేన్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : సీఐ



నవతెలంగాణ-ఆత్మకూర్

ఎన్నికల కోడ్ ఉన్నందువలన నిబంధనలు అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆత్మకూరు సిఐ రవి రాజు అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ జాతీయ రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. రూ.50వేల పైచిలుకు ఎవరైనా తీసుకొని వెళ్తే ఆధారాలు చూపించాలని. బంగారం కూడా తీసుకుని వెళ్లేవారు పూర్తి ఆధారాలు ఉండాలన్నారు. వాహనాలలో మద్యం, డబ్బును అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేసి సంబంధిత అధికారులకు అందజేస్తామని సిఐ అన్నారు. వాహనాల్లో మద్యం తాగి ఎవరైనా డ్రైవింగ్ చేస్తే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనదారులందరూ డ్రైవింగ్ లైసెన్సులు వాహనాల పత్రాలు కలిగి ఉండాలన్నారు.వానాలకు ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుంటే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు ప్రసాద్, రాజేష్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-ఆత్మకూర్



ఇటీవల అనారో గ్యంతో మరణించిన మండలంలోని నాగయ్య పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదాసి ఎర్ర సాంబయ్య కుటుంబాన్ని మాజీ సర్పంచ్ పురం కుమారస్వామి మంగళవారం పరామర్శించి 50 కిలోల బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదాసి ఎర్ర సాంబయ్య గ్రామ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేసి కొనియాడారు. ఈ పరామర్శలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు జినుక అశోక్, మాదాసి శ్రీనివాస్, గిన్నారపు భాస్కర్, ప్రసంగి, మైబు,శంకరరయ్య, మాదాసి సుదర్శన్, నవీన్‌తో పాటు భాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నూతన జర్నలిస్టుల కమిటీ కన్వీనర్‌గా ప్రభాకర్

నవతెలంగాణ-ఆత్మకూర్

మండల నూతన జర్నలిస్టుల కమిటీ కన్వీనర్‌గా సీనియర్ జర్నలిస్ట్ పొగాకుల ప్రభాకర్‌గౌడ్‌ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టులందరూ ఐకమత్యంగా ఉన్నప్పుడే సమస్యలను పరిష్కరించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వీర్లరాజు, పోలు రాజేష్‌కుమార్, కరివేద మహేందర్‌రెడ్డి, మాదాసి శ్రీధర్, వీర్ల సాగర్, తొగరు కరుణాకర్, పొగాకుల అనిల్, తనుగుల సంపత్, మంగ రాజు, సాయి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- జీఎంపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాడబోయిన లింగయ్య



నవతెలంగాణ-హన్మకొండ

గొల్ల కురుమలకు రెండో విడత నగదు బదిలీ గొర్ల పంపిణీతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే రాబోయే ఎన్నికలలో గొల్ల కురుమలను ఐక్యం చేసి బీఆర్ఎస్‌ను బొంద పెడతామని గొర్రెలు,మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం రాష్ట్ర డైరెక్టరేట్ కార్యాలయం ముట్టడి చేయడం జరిగింది. ఈ ముట్టడి కార్యక్రమంలో రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులుకు డిడిలు కట్టిన గొల్ల కురుమలకు గొర్ల పంపిణీ చేయాలని 50 ఏళ్ల దాటిన గొల్ల కురుమల అందరికీ రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని, ఎమ్మెల్యేల జోక్యంలేకుండా గొర్రెల పంపిణీ చేయాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపరులకు రూ.10లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాజకీయ ప్రమేయం లేకుండా గొర్ల పంపిణీ చేస్తామని, పశుసంవర్ధక శాఖ రాష్ట్ర డైరెక్టర్ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ప్రతినిధులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి చర్చిస్తామని మిగిలిన డిమాండ్లను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా కే.లింగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటీశ్వరులను చేస్తానని చెప్పి గొల్ల పంపిణీ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1.16.370. లబ్ధిదారులు అప్పులు తెచ్చి తమ వాటా ధనాన్ని ప్రభుత్వం కట్టించుకుని 15 నెలలు అవుతున్న గొర్ల పంపిణీ కేవలం 28,000 మందికి మాత్రమే గోర్లు ఇచ్చారు మిగిలిన వారికి ఇవ్వకుండా చేతులు దులుపుకుంటుందని లింగయ్య అన్నారు గొల్ల కురుమలు కోటీశ్వరులు కాలేదని గొర్లపంపిణీ చేయకుండా గొల్ల కురుమలను అప్పులపాలు చేసిందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం రెండో విడత గొర్ల పంపిణీ కోసం6100 కోట్లు విడుదల చేసి గొల్ల కురుమలందరికి గొర్ల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఈ ఎన్నికల్లో గొల్ల కురుమలందరూ ఐక్యంగా ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధిచెబుతారని కాడబోయిన లింగయ్య హెచ్చరించారు.

బీఆర్ఎస్ నాయకులకు క్షమాపణ చెప్పాలి



నవతెలంగాణ-హన్మకొండ

జంగా ఖబడ్దార్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంత్రి ఎర్రబెల్లి, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ లకు క్షమాపణ చెప్పాలని మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో టీజీఏ అధ్యక్షుడు, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ జంగా రాఘవరెడ్డి ఆదివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మంత్రి ఎర్రబెల్లి, చీఫ్‌విప్ దాస్యంపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నాయిని రాజేందర్ రెడ్డి, జంగా రాఘవరెడ్డి మీకు మధ్య ఉన్నటువంటి గొడవల్లో మంత్రి, చీఫ్‌విప్‌లను కలుపుకొని రాజేందర్‌రెడ్డి కుట్రవన్ని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసును పెట్టించాడనడం సిగ్గుచేటన్నారు. మీ పార్టీలో మీ ఇద్దరి మధ్య ఉన్న అంతర్గత విభేదాలతో మాపార్టీ నేతలు, ప్రజాప్రతినిధులకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఓటమి ఎరుగని నాయకులపై నీవు చిల్లర మాటలు మాట్లాడడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో సూపర్ బజార్ డైరెక్టర్ గుర్రాల ప్రభాకర్‌రెడ్డి, నాయకులు రెంటాల కేశవరెడ్డి, కోయగూర వెంకటరంగారెడ్డి, సుగు ణాకర్‌రెడ్డి, చాడా నేపాల్‌రెడ్డి, పెద్దిరెడ్డి రవీందర్‌రెడ్డి, పెండ్యాల శ్వేతా రెడ్డి, నల్ల సుధాకర్ రెడ్డి, తుమ్మేటి జయపాల్ రెడ్డి, వెలపాటి హేమసుందర్ రెడ్డి, శ్యామ్ ప్రసాద్ రెడ్డి తదితులు పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా : గండ్ర



నవతెలంగాణ-శాయంపేట

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని మైలారం, శాయంపేట గ్రామాలకు చెందిన సీపీఐ నాయకులు అరికిళ్ళ దేవయ్య, మారపల్లి క్రాంతికుమార్, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మారపల్లి సుధాకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో భూపాలపల్లి క్యాంపు కార్యాలయంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అభివద్ధి, సంక్షేమంపేరుతో ముందుకు సాగుతున్నారని, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధికార పార్టీ అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కుటుంబ సభ్యులుగా భావిస్తూ, వారి యోగక్షేమాలలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, సర్పంచ్ ప్రసాద్, ఉప సర్పంచ్ సుమన్, మాజీ చైర్మన్‌రాజిరెడ్డి, నాయకులు విజయకుమార్, శ్రీనివాస్‌రెడ్డి, డిటి రెడ్డి, శంకర్, సంతోష్, శివ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ చీఫ్‌ని కలిసిన ఏబీఎస్ఎఫ్ నాయకులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నేత ఏబిఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్‌కి బీఎస్పీ నుండి భూపాలపల్లి లేదా పరకాల ఏమ్మెల్యే టికెట్ కేటాయించాలని ఏబీఎస్ఎఫ్ నాయకులు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం కాకతీయ యూనివర్సిటీ నుండి విద్యార్థుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న ఏబీఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంద నరేష్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని ప్రవీణ్‌కుమార్‌ను కోరారు. తెలంగాణ ఉద్యమాన్ని పరకాల, భూపాలపల్లి నుండి ఉధృతం చేసి అనేక పోరాటాలు చేసారని తెలంగాణా ఉద్యమ సమయంలో కేసులపాలైనా ఏ రోజు వెనకడుగు వేయకుండా విద్యార్థులతో కలిసి ఉద్యమాన్ని ముందుకు నడిపారన్నారు. నరేష్‌కు ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే బీఎస్పీ పార్టీ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉం డి బీఎస్పీ పార్టీ కోసం పని చేస్తామ న్నారు. వినతిపత్రం ఇచ్చిన వారి లో ఏబీఎస్ఎఫ్ నాయకులు బోట్ల నరేష్, చెల్పూరి శ్రీకాంత్, దార సురేష్, నాగులపవన్ కళ్యాణ్, నాలికే ప్రతాప్, మచ్చ పవన్ కళ్యాణ్, కేపీ రజినియాదవ్, కిరణ్ గౌడ్, సాయి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన ఎంపీఓ

నవతెలంగాణ-దామెర

దామెర పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన కేవీ రంగాచారికి దామెర మండల ఎంపీడీవో కాసర్ల రవీందర్ పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అర్షం శ్రీనివాస్, మనోహర్, అన్న పూర్ణ, సరళ, వేణు, ధర్మారెడ్డి, సిరివెన్నెల పాల్గొన్నారు.



డబుల్‌బెడ్‌రూమ్ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గంగిరేణిగూడెం గ్రామంలో నిర్మించుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ బిల్లులు వెంటనే లబ్ధిదారులకు చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గంగిరేణిగూడెం గ్రామంలో ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రవేశపెట్టే పథకాల గ్యారంటీ కార్డులను ఇంటింటికి తిరుగుతూ పథకాల గురించి వివరిస్తూ, రాబోయే ఎలక్షన్లలో కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల పెండింగ్ బిల్లుల సమస్యను కాంగ్రెస్ మండల నాయకుల దృష్టికి తీసుకురాగా, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. గ్రామంలో మంజూరైన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రైవేటు కాంట్రాక్టర్ తో అగ్రిమెంట్ చేస్తుందని, సంబంధిత కాంట్రాక్టర్ నేరుగా ఇళ్ల నిర్మాణం చేయకుండా లబ్దిదారులు తమ సొంత డబ్బులతో నిర్మాణం చేసుకుంటున్నారని,వారికి కొంత మెటీరియల్ ఇచ్చారనీ, ఇప్పటివరకు ఎలాంటి డబ్బులు ఇవ్వలేదన్నారు. కాంట్రాక్టర్ తన సొంత డబ్బులతో నిర్మించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులు నిర్మించుకుంటే ప్రభుత్వం నుండి అగ్రిమెంట్ ప్రకారం బిల్లులు తీసుకుంటున్న కాంట్రాక్టర్ ఇప్పటివరకు లబ్ధిదారులకు డబ్బులు ఇవ్వకపోగా, రాబోయే రోజుల్లో ఇలాగే వ్యవహరిస్తే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారన్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి లబ్ధిదారులకు గృహనిర్మాణానికి సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలు ఇవ్వకుండా, కాంట్రాక్టర్‌తో ఒప్పందం చేసుకుని లబ్దిదారులతో ఇండ్ల నిర్మాణం ఎలా చేయిస్తారని, దీనికి స్థానిక ఎమ్మెల్యే గండ్రవెంకట రమణారెడ్డి, అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. గృహాలు పూర్తిస్థాయిలో నిర్మించుకున్న లబ్దిదారులకు వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిమ్మల రమేష్, లడేరాజ్ కుమార్, రాజిరెడ్డి, ఏర్కొండ శంకర్, కష్ణమూర్తి, రమేష్, కుమారస్వామి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే సొంత డబ్బులతో కార్పొరేట్ ఆసుపత్రి, విద్య : జంగా రాఘవరెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నేడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 54వ డివిజన్లోని ఫైన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుపై మహిళలకు అవగాహన సదస్సులో ఈ వ్యాఖ్యలు చేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే గా నన్ను గెలిపిస్తే సొంత నిధులతో ఒక కార్పొరేట్ స్థాయి హాస్పిటల్, ఉన్నత స్థాయి విద్య ప్రమాణాలు తో విద్య అందిస్తా అని డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ప్రజల కనీస అవసరాలను పట్టించుకోవట్లేదని ధ్వజమెత్తారు. అక్కలకు చెల్లమ్మ లకు నమస్కారం నేను మీ జంగా రాఘవ రెడ్డి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పక్షాన పోటీ చేయుటకు నిర్ణహించుకున్నానని మహిళా తల్లుల ఆశీస్సులు ఉంటే ఎంతటి యుద్ధమైనా సులభంగా గెలవచ్చునని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన మొదటిరోజు మిమల్ని కలిసి మీ ఆశీస్సులు తీస్కోకోవడానికి ఈ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. మీ అందరికి తెలుసు ప్రస్తుత ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ గత నాలుగు ఎన్నికల్లో మిమల్ని నమ్మించి ఓట్లు దండుకుంటున్నాడు తప్ప మీకు చేసిందేమీ లేదన్నారు. కానీ తను చెన్నై లాంటి మహానగరాలలో పెద్దఎత్తున తన ఆస్తులను కూడాపెట్టాడని ఆరోపించారు. తా ను హనుమకొండలో ఉన్నప్పుడు అమాయకంగా ఉంటాడు హనుమకొండ దాటితే పారిశ్రామికవేతగా చలామణి అవుతున్నాడు. నాకు ఒక అవకాశం ఇచ్చి చుడండి మీ బిడ్డే ఎమ్మెల్యే గా ఉన్నటు పని చేస్తా ప్రభుత్వం నుండే వచ్చే పథకాలే కాకుండా నామీకు తోడుగా గా ఉండి మీకు సహాయం అందిస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్ల శ్రీనివాస్, కందికొండ చిన్న రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె రంగనాథ్, కళ్యాణ్, దేవేందర్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
బుధవారం | అక్టోబర్ 11, 2023 | www.navatelangana.com

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-బచ్చన్నపేట



జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారిని మంగళవారం జిల్లా కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో డిఇఓ రాము సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా బచ్చన్నపేట మండలం నుండి ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులు బీ.పృథ్వీ రాజు, జి.కనకయ్య, డబ్బగుంటపల్లి, ఎం.ఝాన్సీ లక్ష్మి భాయ్, కొడవటూర్,జె.జీవరత్నం, ఐటికాలపల్లి,బి.వెంకటేశ్వర్లు, ఇటీకాలపల్లి, జీఎం.శైలజ, బోనకొల్లూరు, ఎం.వెంకటేష్, బండ నాగారం, ఎం.సుధాకర్, బచ్చన్నపేట, ఎండీ.ఖలీల్ అహ్మద్ బచ్చన్నపేట అవార్డుల ప్రధానోత్సవంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు.

సాయిబాబా గుడి పునర్ నిర్మాణ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల కేంద్రంలో సాయి బాబా గుడి పునఃనిర్మాణ కమిటీని మంగళవారం కాలనీ వాసుల సమక్షంలో కమిటీ అధ్యక్షుడిగా పుల్కరం నాగరాజు, ఉపాధ్యక్షులుగా వేముల శ్రీనివాసు, కార్యదర్శిగా ఇటికాల భాస్కర్, సహాయ కార్యదర్శిగా రాపోలు సమ్మయ్య, కోశాధికారిగా మేడ తిరుమలయ్య, గౌరవ అధ్యక్షులుగా ఆకుల నరసయ్య, గోనింటి ఎల్లయ్య, టాటా కంపెనీ కార్యవర్గ సభ్యులుగా కుంటి భీమయ్య, తూటి వెంకటేష్, బోయిన వెంకటేష్, ప్యాట రాజు, బాకి ఎల్లయ్య, కూతాటి ఉప్పలయ్య, గూటం నాగరాజు, ముఖ్యసహాదారులుగా కర్రె వీరయ్య, బోడ్డు వెంకన్న, మేడ వీరస్వామి, సర్పంచ్ విజయమనోహర్, ఎంపిటిసి భిక్షపతి, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ సాయి బాబా గుడి నిర్మాణానికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు.

అనారోగ్యంతో సీపీఎం నాయకులు మృతి

- నివాళులర్పించిన సీపీఎం ప్రజా సంఘాలు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన అనారోగ్యంతో సీపీఎం సీనియర్ నాయకులు గున సోమయ్య (70) సోమవారం మృతి చెందగా సీపీఎం పాలకుర్తి మండల కమిటీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వారి మృతదేహానికి పూలమాల వేసి సీపీఎం జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన గున సోమయ్య పాలకుర్తి టౌన్‌లో సీపీఎం బలోపేతం కోసం కృషి చేశారని, సానుభూతిపరులుగా ఉంటూ తనసలహాలు,సూచనలు చేసేవారని, తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు చేసిన కృషి మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమసత్యం, సోమ అశోక్ బాబు, స్థానిక ఎంపిటిసి పుష్పలీల నాగన్న, తెలంగాణ కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాజీ ఎంపీటీసీ కమ్మగాని నాగన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మగాని రమేష్, చిట్యాల ఐలమ్మ మనవడు చిట్యాల యాకయ్య, పాలకుర్తి మాజీ ఉప సర్పంచ్ ఆవిరినేని సోమేశ్వరరావు, వారి కుటుంబ సభ్యులు గున మహేందర్, గుణ వెంకన్న, గుణ కొమరమ్మ, జిల్లా నాయకులు బండి కొండయ్య, మూల మహేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు విగ్నేష్ పాల్గొన్నారు.

మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శిగా రమేష్ గౌడ్

నవతెలంగాణ-పాలకుర్తి



గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన నలమాస రమేష్ గౌడ్‌ను నియమిస్తూ మోకుదెబ్బ రాష్ట్ర అధ్యక్షులు అమరవేణి నర్స గౌడ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గీతా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గీతా కార్మికులను ఐక్యం చేసి ఉద్యమిస్తామని తెలిపారు. గౌడ హక్కుల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా అందరిని కలుపుకుపోతామని, నా నియామకానికి సహకరించిన మోకు దెబ్బ నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు. మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శిగా రమేష్ నియామకం పట్ల మండలంలోని మోకు దెబ్బ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



ఆరు పథకాలతో కాంగ్రెస్ అధికారం ఖాయం

- మండల పార్టీ అధ్యక్షులు శివకుమార్

నవతెలంగాణ-లింగాలఘనపురం

కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమని మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని జీడికల్, గుమ్మడవెల్లి, బండ్ల గూడెం గ్రామాల్లో, మండల కేంద్రంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జీడికల్ గ్రామంలో శ్రీ వీరచాల శ్రీ రామచంద్రస్వామి దేవాలయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిందని ఈ సారి ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ఓట్లు వేసి రుణం తీర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయమనోహర్, ఎంపిటిసిలు భిక్షపతి, నర్సయ్య, రజిత ఉపేందర్, మాధవి కుమార్, జిల్లా నాయకులు బిట్ల బాబు, పోరెడ్డి మల్లారెడ్డి, సంజీవరెడ్డి, రాష్ట్ర యూత్ కార్యదర్శి దీలిప్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ కో-ఆర్డినేటర్ అనిల్, నాయకులు రమేష్, నాగభూషణం, ఉప్పలయ్య, సదానందం, సంపత్, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు విద్య బోధనలో అహర్నిశలు కృషి చేస్తూ విద్యార్థిని, విద్యార్థుల ప్రతిభను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న మండలంలోని పలువురు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా విద్యాశాఖ అధికారి రాము నాయక్ చేతుల మీదుగా సన్మానం పొంది అవార్డులు అందుకున్నారు. సెప్టెంబర్ 5న సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని ఐదుగురు ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడంతో మంగళవారం ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానంతో పాటు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. మండలంలోని విసునూరు ఇంగ్లీష్ మీడియం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న పెనుగొండ సోమన్న విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహిస్తూ సుమారు 100 మంది వరకు విద్యార్థులు ఉండటంతో పాఠశాలను దాతల సహాయంతో అభివృద్ధి చేయడం పట్ల సోమన్నను ఉత్తమ ఉపాధ్యాయునిగా జిల్లా విద్యాశాఖ అధికారులు ఎంపిక చేశారు. చెన్నూరు ఉన్నత పాఠశాలలో సోషల్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఇమ్మడి రమేష్, ఎల్లమ్మగడ్డతండా ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న తమ్మి మధు, గూడూరు మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న లక్ష్మణ్ రావు, వావిలాల మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న ప్రతిభలు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు.

చర్మ కార్మికుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుమారస్వామి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



చర్మకార్మికులు, డప్పు, చెప్పు చర్మకారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని నమిలిగొండ గ్రామానికి చెందిన గాదె కుమారస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. హైదరాబాదులో జరిగిన చర్మ కార్మికుల, డప్పు చెప్పు కార్మికుల సమావేశంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో కుమారస్వామి విలేకరులతో మాట్లాడారు. చర్మ కార్మికుల, డప్పు, చెప్పు కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని అన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు కూసపాటి శ్రీనివాస్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొత్తూరి రమేష్, చంద్రమౌళి, జీడి యాకయ్య, లలిత, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమం కేసీఆర్‌తోనే సాధ్యం

- ఎన్నికల్లో గెలిపించండి కడియం మార్కు చూపిస్తా

నవతెలంగాణ-రఘునాథపల్లి



జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం కేసీఆర్‌తోనే సాధ్యమని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని మాజీఉప ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం రఘునాథపల్లి మండలం మండేలగూడెం ఆర్ఆర్ బంగ్లా, మేకలగట్టు, జాఫర్‌గూడెం గ్రామాలలో పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి తనదైన శైలిలో చేసి చూపిస్తానని కడియం తెలిపారు. అవినీతికి పాల్పడితే ప్రజలు తనని చీకొట్టాలని, రాజకీయ జీవితంలో ఎక్కడ కూడా అవినీతి అక్రమాలకు భూకబ్జాలకు పాల్పడలేదని ఆయన వివరించారు. మండలాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశానని ఆయన తెలిపారు. ఒకసారి అవకాశం ఇవ్వండి ప్రజలకు సేవ చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బోల్లం అజయ్ మణికంఠ, మాజీ జెడ్పిటిసి సభ్యులు మారుజోడు రాంబాబు, లక్ష్మణ్, హుస్సేన్ నాయక్, గట్టేశం, శివ కుమార్ గుప్తా పోకల, సర్పంచులు బొక్క యాదగిరి యాదవ్, సంధ్య కిరణ్, ఉత్తర సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు వారాల రమేష్, బుచ్చయ్య హరీష్ గౌడ్, మండల, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో వెనుకబడిన నియోజకవర్గం

విద్యుత్ శాఖ రాష్ట్ర నాయకులు పర్శరాములు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నియోజక వర్గానికి చేసిందేమీ లేదని బీఆర్ఎస్ పాలనలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గం వెనుకబడిందని విద్యుత్ శాఖ రాష్ట్ర నాయకులు వడ్లకొండ పర్శరాములు ధ్వజమెత్తారు. మంగళవారం నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎఎన్నికల ముందు కేసీఆర్ ఇచ్చిన హామీలు ఇంత వరకు నెరవేర్చలేదని ఆరోపించారు. నియోజక వర్గంలో ఎమ్మెల్సీ కడియం, ఎమ్మెల్యే రాజయ్యల మధ్య విమర్శలు తప్పా నియోజక వర్గ ప్రజలకు ఓరగబెట్టిందేమీలేదని విమర్శించారు. అభివృద్ధిని కోరుకోవాలంటే మూడో వ్యక్తికి అవకాశం ఇవ్వాలన్నారు. తాను నియోజక వర్గ ప్రజల అభివృద్ధి కొరకు కృషి చేయడానికి ముందుకు వస్తున్నానని ప్రజలంతా ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బదావత్ రాంధన్, జోద్ యాకుబ్, అశోక్, రాజు, నరేష్, మహేష్, గుగులోత్ నరేష్, ప్రవీణ్, రాజు, శేఖర్, మహేందర్, హలీం, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రకియ సులభతరానికి యాప్‌లు

- కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఎన్నికల ప్రక్రియలను సులభతరం చేసేలా సీ-విజిల్, ఈ-సువిధ యాప్‌లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ శివలిగయ్య పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం, కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, డిసిపి సీతారాం, జిల్లా ఉప ఎన్నికల అధికారిని సుహాసినిలతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ఫిర్యాదులు, అనుమతులు, నామినేషన్ ప్రక్రియలను సులభతరం చేసేలా సీ-విజిల్, ఈ-సువిధ యాప్‌లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు.ఈ-సువిద యాప్ ద్వారా పార్టీ సమావేశాలకు సంబంధించి ముందస్తు అనుమతులను పొందవచ్చని, అదే విధంగా నామినేషన్ కూడా ఈ-సువిద యాప్ ద్వారా వేసే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించదని అన్నారు. పొలిటికల్ పార్టీలకు చెందిన వారు వారి బూత్ స్థాయి ఏజెంట్ల వివరాలను సమర్పించాలని కోరారు. ప్రచారాలను ఎప్పటికప్పుడు కమిటిల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, మంచినీరు, టాయిలెట్, షామియాన, వికలాంగుల కొరకు ర్యాంపులు వీల్ చైర్ మొదలగు మౌళిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ ఆస్తులపై వాల్ రైటింగ్, పోస్టర్లు, హోర్డింగులు, బ్యానర్లు తదితరాలన్ని 24 గంటల లోపు, అన్ని పబ్లిక్ స్థలాల్లో ఉన్న వాటిని 48 గంటల్లో, ప్రయివేటులో ఉన్న వాటిని 72 గంటల లోపు తొలగించాలని ఆయన తెలిపారు. వెబ్సైట్‌లో రాజకీయ నాయకుల ఫోటోలు తొలగించాలన్నారు. ప్రభుత్వ వాహనాలు రాజకీయ అవసరాలకు వాడరాదన్నారు. ఈ సమావేశంలో టిడిపి నుండి శంకర్, కాంగ్రెస్ నుండి క్రాంతి, బీఎస్పీ నుండి అరుణ్ కుమార్, బిజెపి నుండి రాజశేఖర్, సిపిఐ సోమయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవీందర్, ఎన్నికల విభాగం తాహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతలకు మంత్రి కేటీఆర్ దిశానిర్దేశం

నవతెలంగాణ-జనగామ



జనగామ జిల్లా బీఆర్ఎస్ నేతలతో మంగళవారం హైదరాబాదులోని ప్రగతి భవన్‌లో ఆ పార్టీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపేలక్ష్యంగా ఐక్యంగా ముందుకు సాగాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో పాటు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిల మధ్య కేటీఆర్ సయోధ్య కుదుర్చారు. జనగామ నియోజకవర్గంలో పల్లా రాజేశ్వర్ రెడ్డిని గెలిపించాలని జనగామ నేతలకు కేటీఆర్ సూచించారు.



నారాయణ ఆశయాలను సాధిస్తాం

- యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు

నవతెలంగాణ-జనగాం

అగ్రశ్రేణి నాయకుడు, తొలితరం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రధాన ఉద్యమకర్త నాగటి నారాయణ సేవలు ఉపాధ్యాయ లోకం మరువలేదని, ఆయన ఆశయాలను సాధిస్తామని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయు ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు అన్నారు. మంగళవారం నారాయణ ప్రథమవర్ధంతి పురస్కరించుకుని జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల హై స్కూల్లో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ చక్కని విషయపరిజ్ఞానం, పరిపూర్ణమైన నాయకత్వ లక్షణాలున్న గొప్ప వ్యక్తి అని, ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల కొరకు పోరాటాలు చేస్తూ అనేక సమస్యలను సాధించారని తెలిపారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు మాట్లాడుతూ నాయకుడంటే నారాయణలా ఉండాలనేలా వ్యవహరించా రని, విద్యా రంగానికి తీరని లోటన్నారు. ఈ సమావేశంలో వెంకటేష్, మండలాల బాధ్యులు కృష్ణ మూర్తి, కనకయ్య, ఆగయ్య, ఉప్పలయ్య, కృష్ణ, ఉప్పలయ్య పాల్గొన్నారు.

పేదలకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సహాయం

- ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్

నవతెలంగాణ-పాలకుర్తి

పేదలను ఆదుకునేందుకు అమ్మ చారిటబుల్ ట్రస్టు దాతల సహకారంతో చేయూత అందిస్తుందని ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం పాలకుర్తి గ్రామానికి చెందిన మానసిక వికలాంగులు రహీం, రెహమాన్‌లకు 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మండల కేంద్రంలో గల మంజీరా దాబా యజమాని ముచ్చింతల కిరణ్ పుట్టినరోజు సందర్భంగా బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను ట్రస్ట్ ద్వారా పేదలకు అందజేశారని తెలిపారు. పేదలకు సహాయం చేసేందుకు ట్రస్ట్‌కు దాతలు అండగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మచారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, ఇరుగు ఎల్లేష్, జీడి యశ్వంత్ పాల్గొన్నారు.





బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వివిధ పార్టీలకు చెందిన యువత జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం యువత బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్‌తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం బిఆర్ఎస్ పార్టీ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఉపేందర్, సోమనర్సయ్య, శంకరయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ అభ్యర్థిగా గుగులోతు రమేష్ నాయక్ దంపతుల్లో ఒకరికి అవకాశం..?

- బీఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు

నవతెలంగాణ-మరిపెడ



డోర్నకల్ నియోజకవర్గ బరిలో బీఎస్పీ అభ్యర్థిగా మరిపెడ మండలం ఉమ్మడి ఆనేపురం వెంకట తండా గ్రామపంచాయతీకి చెందిన గుగులోత్ రమేష్ నాయక్ లేదా వారి సతీమణి గుగులోత్ పార్వతి రమేష్ నాయక్ బరిలో ఉండే అవకాశం ఉందని బీఎస్పి మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి డోర్నకల్ అసెంబ్లీ ఇన్చార్జ్ ఐనాల పరుశురాములు తెలిపారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుగులోత్ రమేష్ నాయక్ హైదరాబాద్ బీహెచ్ఈఎల్ డిప్యూటీ మేనేజర్‌గా ఉన్నత ఉద్యోగం చేస్తూ లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయకర్తగా పనిచేస్తూ లంబాడీల ఐక్యత కోసం రాజకీయ, సామాజిక, ఆర్థిక సమానత్వం, గిరిజన సాధికారత కోసం నిత్యం శ్రమిస్తూ రాష్ట్రస్థాయిలో అనేక ఉద్యమాలు చేస్తూ గుర్తింపు కలిగిన వ్యక్తిగా ఉన్నారు. గుగులోత్ పార్వతి రమేష్ నాయక్ ఎంటెక్ చదివి సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తూ ప్రస్తుతం బీఎస్పీ మహబూబాబాద్ జిల్లా మహిళ కన్వీనర్‌గా కొనసాగుతున్నారు. వీరికి బీఎస్పీ ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆశీస్సులు, జిల్లా, అసెంబ్లీ, మండలాల నాయకులు, కార్యకర్తల మద్దతు బలంగా ఉన్నందున బీఎస్పీ డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇరువురిలో ఎవరో ఒకరు బరిలో ఉండే అవకాశం ఉన్నదని తెలిపారు.

తొర్రూర్‌లో వాహన తనిఖీలు

- 4 లక్షల 50 వేల నగదు, బంగారం, వెండి స్వాధీనం

నవతెలంగాణ-తొర్రూరు



ఎన్నికల విధుల్లో భాగంగా మంగళవారం తొర్రూర్ పాల కేంద్రం వద్ద సిఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎస్సైలు జగదీష్, రాంజీ నాయక్ సిబ్బందితో వాహనాల తనిఖీ చేస్తుండగా బస్సులో వెళ్తున్న ఒక వ్యక్తి వద్ద మూడున్నర లక్షలు, కారులో వెళ్తున్న వ్యక్తి వద్ద నుంచి ఒక లక్ష రూపాయలు, ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి వద్ద 10 గ్రాముల బంగారం, 750 గ్రాముల వెండి ఆభరణాలను ఏలాంటి ఆధారాలు లేనందున స్వాధీనపరచుకొని డిస్టిక్ మానిటరింగ్ ఆఫీసర్‌కి అప్పగించడం జరిగిందని సిఐ తెలిపారు.

నాగటి నారాయణ సేవలు చిరస్మరణీయం

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీ కృష్ణ

నవతెలంగాణ-తొర్రూరు



టీఎస్ యూటీఎఫ్ సీనియర్ నాయకుడు అమరజీవి నాగటి నారాయణ ప్రథమ వర్ధంతి సభ జిల్లా కార్యదర్శి భిక్షపతి అధ్యక్షతన మంగళవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఈ సంస్మరణ సభకు జిల్లా అధ్యక్షులు ఏ.మురళీ కృష్ణ హాజరై నారాయణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నారాయణ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షులుగా, జేఏసీ కో-చైర్మన్‌గా సుదీర్ఘ కాలం పని చేసి ఎన్నో చారిత్రక పోరాటాలకు నేతృత్వం వహించి, ఉపాధ్యాయ, ఉద్యోగ చరిత్రలో తనదైన ముద్రవేశారని ఆయన అన్నారు. విద్యా రంగం పట్ల ఒక స్పష్టమైన అధ్యయనంతో చాలా దినపత్రికలకు వ్యాసాలు రాసేవారని, ఆయన అకాల మృతి ప్రభుత్వ విద్యారంగానికి, ఉపాధ్యాయ లోకానికి తీరని లోటన్నారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి నాగ మల్లయ్య, సీనియర్ నాయకులు బందు నారాయణ, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, తొర్రూరు, పెద్ద వంగర, నరసింహులపేట, దంతాలపల్లి, నెల్లికుదురు బాధ్యులు యకుబ్, రంజిత్, నర్సింహస్వామీ, జనార్ధన్, శేకర్, అజయ్,లింగరాజు, వంశీకృష్ణ,పార్వతి,చిరంజీవి, చైతన్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

బీఆర్ఎస్ 8వ వార్డు కౌన్సిలర్ సస్పెండ్

నవతెలంగాణ-తొర్రూరు



తొరూరు మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ నర్కుటి గజానందమును బీఆర్ఎస్ నుండి సస్పెండ్ చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ప్రకటించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న దృష్ట్యా చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, పట్టణ పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నాటు సారా స్వాధీనం - కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల



నాటు సారా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించి నిందితురాలుపై కేసు నమోదు చేసిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చిన్న బంజార పంచాయతీ కేళోత్ తండాలో నాటు సారా తయారు చేస్తున్నారనే సమాచారం మేరకు హెడ్ కానిస్టేబుల్ టి.శ్యామ్ పోలీసు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి 25 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని నిందితురాలు సపావత్ కాంతి పై కేసు నమోదు చేశారు. ఈ దాడులలో హెూం గార్డు రాము తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 13 వరకు దూరవిద్య ప్రవేశాలకు గడువు

• మండల కో-ఆర్డినేటర్ బుదారపు శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దవంగర



దూరవిద్యా విధానంలో టెన్త్, ఇంటర్ ప్రవేశాలు అపరాధ రుసుంతో ఈ నెల 13 వరకు దరఖాస్తు చేసుకోవాలని దూర విద్య మండల కోఆర్డినేటర్ బుదారపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. దూరవిద్యలో పది, ఇంటర్ పరీక్షలు రాసిన విద్యార్థులకు సప్లి మెంటరీ పరీక్షలు అక్టోబర్ 16 నుంచి ప్రారంభం కానున్నాయని, నేటి నుండి మండల కేంద్రంలోని దూరవిద్య అధ్యయన కేంద్రం, జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు విద్యా ప్రోత్సహకాల పంపిణీ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా ప్రోత్సాహకాలను మంగళవారం పంపిణీ చేశారు. పూర్వ లయన్స్ క్లబ్ గవర్నర్ ముచ్చ రాజిరెడ్డి జన్మదినం పురస్కరించుకొని విద్యార్థులకు పలుకలు నోటు పుస్తకాలు విద్యా సామాగ్రి ప్రోత్సాకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు విజయపాల్ రెడ్డి, జోన్ చైర్మన్ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు స్వాతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల వివరాలు పక్కాగా నమోదు చేయాలి

నవతెలంగాణ-పెద్దవంగర



విద్యార్థులకు సంబంధించిన యూ డైస్, ఎఫ్ఆర్ఎస్ వివరాలను పక్కాగా నమోదు చేయాలని పెద్దవంగర, చిట్యాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బుదారపు శ్రీనివాస్, ఆర్రోజు విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో యూ డైస్, ఎఫ్ఆర్ఎస్ పై అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి హాజరును 'ఫేషియల్ రికగ్నిజేషన్ సిస్టం(ఎఫ్ఆర్ఎస్)తో నమోదు చేయాలన్నారు. ఉపాధ్యాయుల వద్ద ఉన్న ఆండ్రాయిడ్ మొబైల్, ట్యాబ్‌ల ద్వారా విద్యార్థుల ముఖాలను స్కాన్ చేస్తేనే హాజరు నమోదు అవుతుందని చెప్పారు. తద్వారా బోగస్ హాజరు నమోదును అరికట్టేందుకు ప్రభుత్వం నూతన విధానాన్ని అమలు చేస్తుందన్నారు. ప్రతి విద్యార్థికి సంబంధించిన పూర్తి వివరాలు యూ డైస్‌లో ఎలా నమోదు చేయాలి, తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీకాంత్ సేవలు మరువలేనివి

• నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళపెల్లి హుస్సేన్

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూర్ మున్సిపల్ కేంద్రంలో గత 16 సంవత్సరాల నుండి సుదీర్ఘకాలంగా ఎంతోమంది పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ శ్రీకాంత్ సేవలు హర్షణీయమని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ అన్నారు. తమ కమిటీ సభ్యులతో కలిసి మంగళవారం డాక్టర్ శ్రీకాంత్‌ను ఘనంగా సన్మానించారు. సమాజ సేవ, నిరుపేదలకు సేవ చేస్తున్న ఏ సంస్థకైనా మా ఆర్గనైజేషన్ సపోర్ట్ ఉంటుందని తెలిపారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, న్యాయసేవ మార్పు కోసం ఎవరు చేసినా మేము ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్, డిస్ట్రిక్ సోషల్ సర్వీస్ గారే వీరస్వామి, మహబూబాబాద్ జిల్లా ఉమెన్స్ జాయింట్ సెక్రెటరీ గాదెకృష్ణ, డివిజన్ కమిటీ మెంబర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని ఉన్న ప్రాథమిక వైద్యా శాలను ఆకస్మికంగా తనఖీ నిర్వహించినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీష తెలిపారు. మంగళవారం ప్రాథమిక వైద్యశాలలో రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూస్పెషల్ ప్రోగ్రాం ఐఎంఐ ఉన్నందున సందర్శించి హాస్పిటల్లో ఉన్న అన్ని విభాగాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ సిహెచ్ఓ వడ్డేపల్లి శ్రీనివాస్, సబ్ యూనిట్ శాంతమ్మ, సిహెచ్ఇఓ వెంకటేశ్వరు, స్టాఫ్ నర్స్ పద్మావతి, సూపర్వైజర్లు రవి, శ్రీనివాస్ ఫార్మసిస్ట్, పద్మారాణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృత దేహం లభ్యం - ఎస్సై జగదీష్

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ముత్యాలమ్మ గుడి వెనకాల వాగు పక్కన మంగళవారం మృత దేహం లభ్యమైంది. అక్కడకు వచ్చిన కొంత మంది జాలర్లు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్సై జగదీష్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకి తీశారు. మృతి చెందిన వ్యక్తి తొర్రూర్ పట్టణానికి చెందిన పెండం యాకయ్యగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై జగదీష్ తెలిపారు. ఎస్సై జగదీష్ స్వయంగా మృత దేహాన్ని బయటకు తీయడం అభినందనీయమని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో యువ రైతు మృతి

నవతెలంగాణ-డెస్క్



విద్యుత్ షాక్‌తో యువరైతు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని మైలారం తండా గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మైలారం తండాకు చెందిన భానోత్ రమాకాంత్(36) తన వ్యవసాయ పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి మృతి చెందాడని తెలిపారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహన్ని గూడూరుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నగేష్ తెలిపారు.

విద్యార్థుల సమాచారం ఆన్లైన్లో నమోదు చేయాలి


• ప్రభుత్వ సౌకర్యాల లబ్దికి ఆన్లైనే ఆధారం
• జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కో-ఆర్డినేటర్ పూర్ణచందర్

నవతెలంగాణ-నెల్లికుదురు

అన్ని మెనేజ్మెంట్ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమాచారం యూడైస్ ప్లస్ సైట్‌లో ఆన్లైన్లో నమోదై ఉండాలని, అప్పుడే విద్యార్థి ప్రభుత్వ పరంగా సౌకర్యలకు అర్హుడవుతాడని జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కో-ఆర్డినేటర్ పూర్ణచందర్ తెలిపారు. మండల కేంద్రంలోని గత ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు యూడైస్ ప్లస్ ఆన్లైన్పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుతున్న ప్రతీ విద్యార్థి వివరాలను యూ-డైస్ ప్లస్ సైట్లో నమోదు చేయాలని తెలిపారు. యూడైస్ ప్లస్‌లో ఉన్నత విద్యార్థులకు మాత్రమే పేస్ రికగ్నైజ్ ఆప్లో రిజిస్టర్ చేసుకోడానికి సాధ్యమవుతుందని తద్వారనే ఆన్లైన్లో అటెండెన్స్ తీసుకోవస్తుందని తెలిపారు. పేస్ రికగ్నైజ్ ఆప్ ఆధారంగానే మధ్యాహ్న భోజనం బిల్లులు, విద్యార్థులకు ఉచితంగా అందించే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, రాగిజావ, బ్రేక్‌ఫాస్ట్ తదితర ప్రభుత్వ సౌకర్యాలను విద్యార్థి పొందగలుగుతాడని తెలిపారు. ఈ నెల 19 లోపు విద్యార్థుల వివరాలను ఆన్లైన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కో ఆర్డినేటర్ మస్క పురి సుధాకర్, సీఆర్పీలు ఏ.భాస్కర్ రావు, జె.కవిత, బి.కవిత, బి.వీరస్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్‌గా సదానందం

నవతెలంగాణ-లింగాలఘనపురం



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిరా లింగాలఘనపురం కాంగ్రెస్ పార్టీ మండల కో ఆర్డినేటర్‌గా బూడిద సదానందంను మంగళవారం నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బిట్ల బాబు, పోరెడ్డి మల్లారెడ్డి, మండల ఎస్సీ అధ్యక్షుడు రమేష్, ముఖ్య నాయకులు ఉపేందర్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘించకుండా సహకరించాలి

• రాజకీయ పార్టీల నాయకులతో కలెక్టర్ కె.శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎలక్షన్ కోడ్) ఉల్లంఘించకుండా జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల నియమావళి తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళి ప్రకారం వ్యవహరించాల్సి ఉంటుందని సూచించారు. జిల్లాలో రాజకీయ పార్టీల నాయకులు నిబంధనలు, నియమావళిని స్పష్టంగా వివరించారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టకూడని కార్యక్రమాలతో పాటు వ్యవహరించాల్సిన తీరుపై కలెక్టర్ రాజకీయ పార్టీల నాయకులకు తెలియజెప్పారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందం ఎల్లప్పుడూ పర్యటిస్తుందని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు పలు సందేహాలను సమావేశంలో వ్యక్తం చేయగా అందుకు సంబంధించి వారి సందేహాలను కలెక్టర్ కె.శశాంక నివృత్తి చేశారు. అలాగే సీ-విజిల్ యాప్‌ను వినియగించుకోవాలని అన్ని రాజకీయ పార్టీల వారు తమ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాల్సిందిగా సమావేశంలో కలెక్టర్ సూచించారు. ఎస్పీ జి.చంద్రమోహన్ మాట్లాడుతూ జిల్లాలో టీమ్‌ల వారీగా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుందని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఖచ్చితంగా పాలో అయి ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి అన్ని పార్టీలు సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహరావు, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ అండ్ మానిటరింగ్ బృందం ఏర్పాటు

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని చాంబర్ నందు జిల్లాలో ఏర్పాటైన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీతో కలెక్టర్ కె.శశాంక, ఎస్పీ జి.చంద్రమోహన్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా స్థాయి సీజ్ డిస్పోజల్ కమిటీని నియమించడం జరిగిందని సరిహద్దుల్లో నిఘాను పటిష్టం చేయాలని నేషనల్ హైవేలో చెక్ పోస్టులలో పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా స్థాయి నిర్బంధ నిర్మూలన కమిటీలో యు.మహేందర్, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్. మహబూబాబాద్ 8897252099, కిరణ్ కుమార్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, మహబూబాబాద్ 9347363340, సత్యనారాయణ మూర్తి, లీడ్ బ్యాంక్ మేనేజర్, మహబూబాబాద్. 9849659993, గోపీనాథ్, సీనియర్ ఇన్స్పెక్టర్‌గా జిల్లా స్థాయి నగదు జప్తు నిర్మూలన కమిటీ రోజువారీ అమలులో ఉన్న నిబంధనల ప్రకారం వివిధ బృందాలు సమర్పించిన నివేదికలను తెలియజేయాలని అన్నారు.

ఎన్నికల కోడ్ నియమాలు పాటించాలి

• పోలీసుల తనిఖీ కేంద్రాల ఏర్పాటు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని ప్రతి ఒక్కరూ ఎన్నికల కోడ్ నియమాలు పాటించాలని లేనిచో వారిపై చట్టమైన చర్యలు ఉంటాయని ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్ అన్నారు. మండల కేంద్రంలోని క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ వాహనాలలో పెద్ద మొత్తంలో డబ్బులను కానీ అక్రమ వ్యాపారం కానీ చేసినట్లయితే వారిని పట్టుకుని చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎవరైనా వారి అవసరానికి 50,000 పైకి తీసుకెళ్లిన లేదా బంగారు నగలు శుభకార్యాలకు లేదా ఏదైనా ఫంక్షన్ సంబంధించి తీసుకెళ్లిన సంబంధిత పత్రాలను చూపించి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌టి టీం చైతన్య, కరెన్సీ ఫ్లయింగ్ స్క్వాడ్ సమితారెల్లి, ఏఎస్ఐలు కందునూరి వెంకన్న గుంటుక యాకన్న కానిస్టేబుల్ వేంకటేశ్వర్లు, రెవిన్యూ సిబ్బంది రాజు పాల్గొన్నారు.

కోరుకొండపల్లి క్రాస్ రోడ్డు వద్ద తనిఖీ కేంద్రం

కేసముద్రంరూరల్ : తనిఖీ కేంద్రం వద్ద ఉన్న అధికారులు సిబ్బంది వచ్చి పోయే ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమానిత వ్యక్తులను, ఎలాంటి ఆధారం లేకుండా రవాణా చేసే వస్తువులు నగదును స్వాధీనం చేసుకోవాలని కేసముద్రం తహసిల్దార్ తాళ్లూరిదామోదర్, ఎస్సై కోకిల తిరుపతి ఆదేశించారు. కేసముద్రం మండలం కోరుకొండ పల్లి క్రాస్ రోడ్డు వద్ద మహబూబాబాద్ - వరంగల్ జిల్లా సరిహద్దులో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేకంగా తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు ముగిసేంతవరకు నిరంతరాయంగా వాహనాల తనిఖీ చేస్తామన్నారు. ఆధారిత పత్రాలు లేకుండా నగదు వస్తువులను తరలించడం చట్ట ప్రకారం నేరం అన్నారు. ఆధారిత పత్రాలు లేకుండా నగదు వస్తువులు రవాణా చేస్తే స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేస్తామని చెప్పారు.

పోలీసుల ముమ్మర తనిఖీలు

నర్సింహులపేట : వాహనాల తనిఖీకి వాహనాదారులు సహకరించాలని, లేకుంటే చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని నర్సింహులపేట ఎస్ఐ గండ్రతి సతీష్ తెలిపారు. మంగళవారం మండలంలోని ఖమ్మం - వరంగల్ జాతీయ రహదారిపై వంతడుపుల స్టేజి వద్ద ప్రతి వాహనాన్ని విస్తత తనిఖీలు చేపట్టారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలకావడంతో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. క్రమంలో పోలీసులు ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే వదిలేశారు. డ్రైవింగ్ పత్రాలు, ఆర్‌సీలు వెంట పెట్టుకోవాలన్నారు. డబ్బుంటే దానికి సంబంధించిన ఆధారాలను చూపాలని ఎస్సై సతీష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, రమేష్, తదితరులు ఉన్నారు.



తనిఖీల్లో నాలుగున్నర లక్షలు పట్టివేత

గూడూరు : ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం భూపత్‌పేట చెక్ పోస్ట్ వద్ద పోలీసులు మంగళవారం తనిఖీ చేస్తున్న క్రమంలో నాలుగు లక్షల 45 వేల రూపాయలను పట్టుకున్నట్లు సిఐ ఫణిధర్ తెలిపారు. నేషనల్ హైవే 365 రోడ్డుపై నర్సంపేట గూడూరు మధ్యలోని భూపతి పేట చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో వరంగల్ నుండి గూడూరు మండలానికి చెందిన పత్తి డీసీఎంలో అన్లోడ్ చేసి వస్తుండగా అతని వద్ద ఉన్న నాలుగు లక్షల 45 వేల రూపాయలను గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఒక వ్యక్తి వద్ద 50 వేల కంటే ఎక్కువ అమౌంట్ ఉన్నట్లయితే సీజ్ చేస్తామని వాహనదారులు వ్యాపారులు గమనించి నియమవారిని పాటించాలని అన్నారు. తనిఖీల్లో గూడూరు ఎస్సై రాణా ప్రతాప్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .







మహిళా కూలీలకు భద్రత కరువు : బొప్పని పద్మ

నవతెలంగాణ-మహబూబాబాద్



వ్యవసాయంలో మహిళా కూలీలకు ప్రాణభద్రత పని భద్రత కరువైందని వ్యవసాయ మహిళ కూలీల సంఘం రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ తెలిపారు. మంగళవారం తెలంగాణ వ్యవసాయ మహిళ కూలీల సంఘం జిల్లా సదస్సు కోడం చంద్రకళ, చల్ల ఇంద్ర, కుక్కు శ్రీదేవి అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా బొప్పని పద్మ మాట్లాడుతూ గ్రామీణ పేదలైన వ్యవసాయ మహిళా కూలీలకు పని భద్రత కరువైందని పేర్కొన్నారు. ఉపాధి హామీ ద్వారా గ్రామీణ పేదలకు 100 రోజుల పని 15,20 రోజులకు పడిపోయిందన్నారు. యంత్రాల రాకతో కూలీలకు వ్యవసాయంలో 30 రోజులకు మించి పనులు దొరకటం లేదని, నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీని తీసేయడం కోసం ఉపాధి పనుల్లో మూడుసార్లు పని ప్రదేశాలకు వెళ్లి ఫోటో కార్యక్రమం పెట్టారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల చట్టాన్ని సవరించాలని చిత్తశుద్ధి లేదని విమర్శించారు. మున్సిపాలిటీలు ఏర్పాటు విలీన గ్రామాలకు ఉపాధి పనులు లేకుండా చేశారని వలసలకు వెళ్లి పొట్ట పూసుకుంటున్న పరిస్థితి దాపురించిందన్నారు. కూలీలకు నిలువ నీడ లేకుండా ప్రభుత్వ భూములు గుడిసెలు వేసుకున్న పేదలను కెసిఆర్ ప్రభుత్వం పేదల గుడిసెలను కూల్చి కాల్చేస్తూ పేదలపై కేసులు పెడుతూ చిత్రహింసల గురి చేస్తున్నారన్నారు. వ్యవసాయ కూలీలకు ఇల్లు లేని పేదలకు 120 గజాల ఇల్లు స్థలం ఇవ్వాలన్నారు. వ్యవసాయ కూలీలకు ప్రభుత్వాలు ప్రసూతి వేతనం కల్పించాలన్నారు. దేశానికి అన్నం పెట్టి కూలీలకు సమగ్ర శాసన చట్టం తీసుకురావాలన్నారు. పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అలవాల వీరయ్య, కుర్ర మహేష్, వంగూరు వెంకటేశ్వర్లు, గుడిశాల వెంకన్న, ఎండి యాకూబ్, బాణాల రాజన్న, సూర్ణపు సావిత్ర, నక్క సైదులు, ఎండి పర్వీన్, ఉమా రాణి, స్వాతి, రేష్మ, ఎల్లమ్మ, స్పందన, పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ మహిళా కూలీల సంఘం నూతన జిల్లా కమిటీని 21మందితోని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు వ్యవసాయ కార్మికల సమస్యల గీతాలు ఆలపించి అలరించారు.

ఎమ్మెల్యే ఏకపక్ష మొండి వైఖరి నశించాలి

• కాంగ్రెస్, గిరిజన సంఘం నాయకులు

నవతెలంగాణ-బయ్యారం

గృహలక్ష్మి, బీసీ బంధు, దళిత బంధు పథకం పట్ల ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఏక పక్షం మొండి వైఖరి నశించాలని కాంగ్రెస్ పార్టీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎస్టీ సెల్ మహబూబాబాద్ జిల్లా వైస్ చైర్మన్ భానోతు రాము నాయక్, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు తమ్మిశెట్టి రాందాస్, గిరిజన సంఘం నాయకులు భూక్య రవి నాయక్, కాంగ్రెస్ యువ నాయకులు భానోతు సుధాకర్ నాయక్ మాట్లాడుతూ 2018లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్నటువంటి హరిప్రియ నాయక్ మండల వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలు కుల సంఘ నాయకులు ప్రజా ప్రతినిధులు వాళ్ల భుజాల పై ఎత్తుకొని ఇల్లందు ఎమ్మెల్యేగా గెలిపించడం జరిగిందని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పార్టీ మారనని శపథం చేసి తర్వాతనే పార్టీ మారి ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఇల్లందు నియోజకవర్గానికి ఏ కులాలకైనా న్యాయం జరగలేదని, మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో ఉన్న సమస్యలను పలుమార్లు ఆమె దృష్టికి తీసుకెళ్లిన కూడా ఒక పనులు కూడా చేయలేదన్నారు. గత ఐదు సంవత్సరాలుగా 29 గ్రామపంచాయతీల సర్పంచులు వారి గ్రామ పంచాయతీలో ఇచ్చేటటువంటి దళిత బంధువు, గృహలక్ష్మి, బీసీ బంధు, ఇతర పథకాలు గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, గ్రామ పెద్దమనుషుల ప్రమేయం లేకుండా సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ లేకుండా వారి ఇష్టానుసారంగా గరీబోలను పేదోళ్లను చూడకుండా ధనవంతులకే పథకాలు కట్టబెడుతున్నారన్నారు. వారి వెనకాల తిరిగే నాయకుల ఒక్కొక్క ఇంట్లోనే ముగ్గురికి గృహలక్ష్మీ పథకం కేటాయించారని, ఇది న్యాయమేనా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు బానోతు నీలమ్మ, బానోతు లక్ష్మి, కారం భాస్కర్, తగిర సత్తిరెడ్డి, చల్లా కృష్ణ, మందనపు వెంకన్న, వల్లల వెంకన్న, జక్కుల దేవేశ్వరరావు, ఇస్లావత్ అభిరాం, విక్రమ్, కుమార్, ఆంగోతు శ్రీను, రవీందర్, మంజీవ, భానుతు రంజిత్, అరుణ్, ఆదిత్య, కళ్యాణ్, భీముడు, భాస్కర్, అఖిల్, వివిధ గ్రామ ప్రజల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్యాసింజర్ రైళ్ళు నిలుపుదల చేయాలని అందోళన

నవతెలంగాణ-గార్ల

స్థానిక రైల్వే స్టేషన్‌లో పుష్ పుల్, ఇతర ప్యాసింజర్స్ రైళ్లను యథావిధిగా నిలుపుదల చేసి, రైల్వే స్టేషన్‌లో మౌళిక వసతులు మెరుగుపరచాలని ప్రయాణికుల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కందునూరి శ్రీనివాస్, జి.సక్రులు కోరారు. ప్యాసింజర్ రైళ్లతో పాటు శాతవాహన, నాగపూర్,ఇంటర్ సిటీ వంటి సూపర్ ఫాస్ట్ రైళ్లను గార్ల రైల్వే స్టేషన్‌లో నిలుపుదల చేయాలని ప్రయాణికుల కమిటీ అధ్వర్యంలో మంగళవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైన పేర్కొన్న విషయాలపై రైల్వే శాఖ ఉన్నతాధికారులకు, పార్లమెంట్ సభ్యులకు,డోర్నకల్ రైల్వే స్టేషన్ పరిశీలనకు విచ్చేసిన రైల్వే అధికారులకు గార్ల రైల్వే స్టేషన్ సౌకర్యాలకు సంబంధించిన అంశాలతో కూడిన డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాలను సమర్పించడం జరిగిందని తెలిపారు.తక్షణమే రైళ్లను నిలుపుదల చేసి, సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వజ్రం నాగేశ్వరరావు, భూక్య నాగేశ్వరరావు. పి.రాధాకృష్ణ కె.శ్రీనివాస్, టి.కృష్ణ, వెంకన్న, రైల్వే ప్రయాణికుల కమిటీ గౌరవ అధ్యక్షులు కందునూరి ఈశ్వర్ లింగం ఉన్నారు.

కారు, ద్విచక్ర వాహనం ఢీ - ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-బయ్యారం

కారు ద్విచక్ర వాహనం ఢీ కొని మహిళకు గాయాలైన సంఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని లారీ ఆఫీస్ వద్ద కారు, బైక్ ఢీకోనడంతో కురవి మండలం స్టేషన్ గుండ్రాతి మడుగు గ్రామానికి చెందిన ఇస్లావత్ వీరన్న, తల్లి ఇస్లావత్ మోతిలకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను మహబుబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మండల పరిధిలోని కొత్తపేట పెట్రోల్ వంపు డ్యామేజీ రోడ్డు వద్ద కారు అదుపు తప్పి రోడ్డు పక్కకు వెళ్ళింది. కారును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఎన్నికల బందోబస్తులో సిఎపిఎఫ్ పోలీస్ బలగాలు

• వసతి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లాలోని రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మరిపెడ, డోర్నకల్ మండలాలకు పోలీసు బందోబస్తు నిర్వహణ కోసం వచ్చిన సిఎపిఎఫ్ పోలీసు బలగాలకు మరిపెడలో వసతి ఏర్పాటు చేశారు. ఈ మేరకు మంగళవారం పోలింగ్ కేంద్రాలలో విధుల నిర్వహణ బందోబస్తుకు సిఏపిఎఫ్ బలగాల వసతి ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ జి.చంద్రమోహన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ శశాంక్ సందర్శించి పరిశీలించారు. ముందుగా మరిపెడ మండల కేంద్రంలోని తెలంగాణ బాలుర ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి పరిశీలించారు. సిఏపిఎఫ్ సిబ్బంది కొరకు ఉండటానికి వసతులకై ప్రస్తుతం ఉన్న విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, వేరే భవనానికి తరలించే విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రత్యేకమైన కాంపౌండ్ ఏర్పాటు చేయాలని అవసరమైన కరెంట్, టాయిలెట్స్, మిషన్ భగీరథ నీటి సరఫరా, కార్పెంటర్ పనులలో ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిచేసి వసతిని ఏర్పాటు చేసి నెలాఖరులోగా ఇవ్వాలని అధికారులకు వివరించారు. అనంతరం డోర్నకల్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని, అగ్నిమాపక కేంద్రాన్ని సందర్శించి అనువైన కేంద్రాన్ని చూడాలని అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ పట్టణంలోని హస్తినాపురం వద్ద ఎస్సీ బాలుర సంక్షేమ కళాశాల వసతి గృహాలను పరిశీలించి భవనానికి అవసరమైన చోట మరమ్మతులు చేపట్టి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో తొర్రూర్ డి.ఎస్పీ జి.వెంకటేశ్వరబాబు, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓలు అలివేలు, నరసింహారావు, ఆర్సీఓ ట్రైబల్ వెల్ఫేర్ రాజ్యలక్ష్మి, తొర్రురు, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు ప్రసన్నారాణి, రాజ్ కుమార్, మహబూబాబాద్, మరిపెడ, డోర్నకల్ తహసీల్దార్లు సైదులు, నాగభవాని, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎంసి చైర్మన్ సంతకం లేకుండా డబ్బులు డ్రా చేసిన ప్రధానోపాధ్యాయురాలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల కేంద్రంలో గత సంవత్సరం స్కూల్ పాఠశాల బాలబాలికలకు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్పించాలని విద్యాశాఖ నిర్ణయించి కేసముద్రం స్టేషన్ పాఠశాలకు 5000 రూపాయలు కేటాయించారు. అదేవిధంగా గత సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ కోసం విడుదలైన నిధులు ఖర్చు కాగా 10,700 మిగిలినట్లు మరికొన్ని డబ్బులు దాతలు అడిగి సీసీ కెమెరాలు కోసం ఎస్ఎంసి కమిటీ నిర్ణయం తీసుకొని తీర్మానం చేశాము. ఇప్పుడు ప్రాధానోపాధ్యాయురాలు శాంత కుమారి డబ్బులు మిగల్లేదు తీర్మానం పుస్తకం వర్షాలకు వరదలు తడిచిపోతే బయట పడేసాం అంటున్నారు. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని అన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి ఏ సంవత్సరం కూడా ఎస్ఎంసి చైర్మన్ సంతకం లేకుండానే ప్రతి సంవత్సరం 300 మంది పిల్లలకు చెందిన దాదాపు 2000 రూపాయలు, నాలుగు సంవత్సరాలు మిగిలిన పాత పుస్తకాలను అమ్ముకున్నదని ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాస్ ఆరోపించారు. ఉన్నత అధికారులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయురాలుపై సరైన చర్య తీసుకొని, తిరిగి డబ్బులు చెల్లించాలని లేనియెడల విద్యార్థుల తల్లిదండ్రులచే పాఠశాల ముందు ధర్నా నిర్వహిస్తా మని, న్యాయం చేయాలని ఎస్ఎంసి చైర్మన్ ఆరోపించారు.

పెయింటర్ల సంఘం మండలాధ్యక్షుడిగా శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దవంగర

పెయింటర్ల సంఘం మండల నూతన అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన జలగం శ్రీనివాస్ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షుడిగా దంతాలపల్లి సతీష్, ప్రధాన కార్యదర్శిగా సోమారపు పరుశురాం, కార్యదర్శిగా దంతాలపల్లి జయరాజ్, సలహాదారులుగా గుంటుక యాకన్న, దంతాలపల్లి సోమనర్సయ్య, కోశాధికారిగా శ్రీకాంత్‌లు ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు... ఆహ్వానించిన ఎమ్మెల్యే దుద్దిళ్ల



నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చైర్మెన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సంక్షేమంలో తాడిచెర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, కాపురం గ్రామ రైతు సమన్వయ సమితి సభ్యుడు బండి సుధాకర్, వళ్లెంకుంట గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ఆదేశించారు. దేశం,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయ మని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, డీసీసీ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొండ రాజమ్మ, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతిరావు, వార్డు సభ్యులు బండి స్వామి, కుంట సది, నాయకులు కేశారపు చెంద్రయ్య, అశోక్‌రావు, రాజ సమ్మయ్య పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్‌కు రంజిత్‌కుమార్ ఎంపిక




నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న కుమ్మరి రంజిత్ కుమార్ ఉమ్మడి జిల్లా 67వ స్కూల్ గేమ్స్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాలకు సంబంధించిన క్రీడాకారులు పాల్గొనే స్కూల్ గేమ్స్‌కు మండలంలోని ఎడపల్లి గ్రామానికి చెందిన రంజిత్ కుమార్ ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ప్రిన్సిపాల్, గ్రామస్తులు కలిసి రంజిత్‌కుమార్‌ను అభినందించారు.

అసెంబ్లీ ఆట షురూ....!

- ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో వేడెక్కిన రాజకీయం
- ప్రచారాలకు రెడీ అవుతున్న పార్టీలు
- మంథని నియోజకవర్గంలో పెరిగిన ఓట్లు 23,591



నవంబర్ 3న నోటిఫికేషన్, 10న నామినేషన్లు,13న నామినేషన్ల పరిశీలన, 15న ఉపసంహరణ, 30న పోలింగ్, డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

నవతెలంగాణ-మల్హర్‌రావు

అసెంబ్లీ ఎన్నికలకు సైరన్ మోగింది.ఎన్నికల కమిషన్ సోమవారం షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల ప్రవార్తన నియమావళి అమల్లోకి వచ్చి,ఎన్నికల వేడి మొదలై మంథని నియోజకవర్గంలో అసెంబ్లీ ఆట మొదలైంది.ఇక నుంచి ప్రభుత్వం అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాల సమావేశాలు జరపరాదు.ఆన్ గోయింగ్ స్కీ%శీ%లను కొనసాగించవచ్చు.ఎన్నికల తంతూ అధికారికంగా ప్రారంభం కావడంతో పల్లెల్లో, పట్టణాల్లో ప్రచార పర్వం మొదలు కానుంది.ఇప్పటికే అధికారపార్టీ తొమ్మిదేళ్లలో చేపట్టిన అభివద్ధి, సంక్షేమ వథకాలపై క్షేత్రస్థాయిలో ప్రచారం ప్రారంభించింది.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిపేస్టో 6 గ్యారంటీలను ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేస్తున్నారు.

మంథని నియోజకవర్గంలో మొత్తం 2014లో 2,10,232, ఓటర్లు, 2018లో 2,06,715 ఓటర్లు ఉండగా తాజాగా 2,30,306 ఓట్లు ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. 2018 సంవత్సరానికి ప్రస్తుతానికి మంథని నియోజకవర్గంలో 9 మండలాల్లో 23,591 ఓటర్లు పెరిగారు. వీరిలో యువత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో దాదాపు అన్ని పార్టీలు వారిని లక్ష్యంగా చేసుకొని మేనిఫెస్టో ప్రచారానికి రూపకల్పన చేస్తున్నాయి.

ఇవి చేయడానికి వీల్లేదు..

- కోడ్ అమల్లోకి వచ్చినందున మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారిక పర్యటనలు చేయరాదు.
- ప్రభుత్వ పథకాలు,ప్రచారాల పోస్టర్లు,ఫ్లెక్సీలు తొలగిస్తారు.
- ఎన్నికల షెడ్యూల్ వెలువడిన రోజు నుంచే ప్రతి అభ్యర్థి ఖర్చుపై నిఘా ఉంటుంది.
- కొత్త పథకాల ప్రకటన, మౌలిక సదుపాయల కల్పనపై ఎలాంటి హామీలు ఇవ్వకూడదు.అధికారిక వాహనాల వినియోగంపై పరిమితులు ఉంటాయి.
- నగదు రవాణా విషయంలో బంగారం, వడ్డీ, బ్యాంకింగ్ అధికారులతోపాటు సామాన్యులు, రైతులు అప్రమత్తంగా ఉండాలి.అన్నింటికీ కావాల్సిన ఇన్వాయిస్ బిల్లులు దగ్గర పెట్టుకోవాలి.
- లైసెన్స్ ఆయుధాలన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో సరెండర్ చేయాలి.దేవాలయాల,ప్రార్థనా స్థలాల వద్ద ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదు.
- ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఎలాంటి కానుకలు, డబ్బులు, మద్యం, పంచకూడదు.
- రాజకీయ విమర్శలు చేసే క్రమంలో వర్గాన్ని, నాయకుడిని ఉద్దేశిస్తూ .విద్వేష వ్యాఖ్యలు చేయకూడదు.
- ర్యాలీలు, సభల విషయంలో అధికారుల అనుమతులు తీసుకోవాలి.
- నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలి.

బెల్టు షాపులపై పోలీసుల దాడులు

- పలు చోట్ల మద్యం, గుడుంబా స్వాధీనం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలో ఉన్న బెల్టు షాపులపై మంగళవారం రాత్రి ఎస్ఐ మచ్చ సాంబమూర్తి ఆధ్వర్యంలో దాడులు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు ఎన్నికల కోడ్ నిబంధనల ప్రకారం బెల్ట్ షాపులపై దాడులు చేసినట్లు ఎస్సై తెలిపానేజ ఎవరైనా బెల్ట్ షాపులు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు



మహదేవపూర్ : మహాదేవపూర్ మండలం కాళేశ్వరం బెల్ట్‌షాప్ పై మంగళవారం సాయంత్రం పోలీసులు దాడి చేసి 36 బీర్లు స్వాధీనం చేసుకున్నారు. బెల్ట్‌షాప్ యజమాని శనగరపు రమేష్‌రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై లక్ష్మారావు తెలిపారు. అలాగే కాళేశ్వరంలో ఎలక్షన్ కోడ్ అమలులోకి రావడంతో వాహన తనిఖీలు చేపట్టారు. మల్హర్ మండలం గాదంపల్లి గ్రామానికి చెందిన అజ్మీర రాజు బైక్ పై గుడుంబా తరలిస్తుండగా పట్టుకున్నారు. సుమారు రూ.34 వేల విలువ చేసే గుడుంబాతోపాటు బైకును స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై తెలిపారు.

చిట్యాల : మండలంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై పోలీసులు మంగళవారం మూకుమ్మడిగా దాడులు చేశారు. దాడుల్లో రూ.18 వేల విలువ చేసే మద్యం పట్టుకున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. మండల కేంద్రంలో శీలపాక వినయ్ వద్ద 24 బీర్లు, మూడు ఫుల్ బాటిల్లు, ఆరు క్వార్టర్ సీసాలను పట్టుకున్నట్లు చెప్పారు. జడల్ పేట గ్రామానికి చెందిన సిట్టింగ్ షాప్ యజమానులు ముదురు కోళ్ల సతీష్ వద్ద 13 బీర్లు, రాతూర్ జితేందర్ సింగ్ వద్ద 15 బీర్లు, తిరుమలాపురం గ్రామానికి చెందిన గోపగాని సదానందం వద్ద 12 బీర్లు, 14 క్వార్టర్లు, తౌటం గట్టయ్య వద్ద పది బీర్లు , ఒక ఫుల్ బాటిల్, నాలుగు క్వాటర్లు పట్టుకున్నట్లు చెప్పారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున సిట్టింగ్ షాపులపై దాడులు నిర్వహించినట్లు చెప్పారు. పట్టుకున్న మద్యాన్ని స్వాధీనం చేసుకొని ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఏఎస్ఐ మధుసూదన్, సిబ్బంది ఎండి గౌస్, ఏ రవి, లాల్ సింగ్, అస్లాం, సిద్ధు, లింగన్న ఇతరులు పాల్గొన్నారు.



రూ.4లక్షలు, 15తులాల బంగారం చోరీ...

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఆకులవారిఘణపురం గ్రామానికి చెందిన నేంద్రకంటి నాగేశ్వర్‌రావు, వాణి దంపతుల ఇంటిలో సోమవారం అర్ధరాత్రి దొంగలు పడి రూ.4లక్షల నగదు, 15 తులాల బంగారం, 30 తులాల వెండీ అభరణాలను దోచుకుపోయారు. తపాలశాఖలో ఉద్యోగం చేస్తున్న నాగేశ్వర్‌రావుకు జ్వరం రావడంతో వరంగల్‌కు ఆదివారం మధ్యాహ్నం భార్య వాణితో కలిసి వెళ్లారు. ఇంటి పైఅంతస్తులో అద్దెకు ఉంటున్న విద్యుత్‌శాఖలో పనిచేసే శ్రావణ్‌కుమార్ సైతం ఆదివారం సెలవు కావడంతో ఇంటికి వెళ్లాడు. అంతస్తులో ఎవరు లేకపోవడంతో దొంగతనం కు పాల్పడ్డారు. నేంద్రకంటి నాగేశ్వర్‌రావు ప్రధాన తలుపును పగులగొట్టి బెడ్ రూంలో ఉన్న బీరువా తెరిచి 15 తులాల బంగారం, 30 తులాల వెండీ వస్తువులను అపహరించుకుపోయారు. పక్కగదిలో నాగేశ్వర్‌రావు ఉద్యోగస్తుడు కావడంతో తన బీరువాలో ఉన్న పోస్టాఫీసు శాఖకు చెందిన రూ.లక్ష నగదు, సొంత డబ్బు రూ. 3 లక్షలు మొత్తం రూ. 4లక్షలు సైతం ఎత్తుకెళ్లారు. బీరువాల్లో ఉన్న సామాను చిందర వందరగా పడేసి పరారయ్యారు. వంటగదిలో ఉన్న పప్పుడబ్బాలను సైతం వెతికి ఏమి దొరకకపోవడంతో అవి అక్కడే పడేసి పోయారు. పల్లీలను తెచ్చుకొని వరండాలో కూర్చొని తిన్నట్లు అనవాళ్లున్నాయి. అయితే శ్రావణ్ మంగళవారం తన అద్దె ఇంటికి వచ్చే వరకు తన ఇంటి తలుపుకున్న ఉన్న తాళం పగులగొట్టి రూ.5వేల నగదు దోచుకెళ్లారు. దొంగలు పడ్డారని గమనించిన శ్రావణ్ ఇంటి యజమాని నాగేశ్వర్‌రావు, వాణికి సమాచారం ఇవ్వడంతో ఆస్పత్రి నుంచి ఇంటికి వచ్చే సరికి అంతా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. దీంతో నాగేశ్వర్‌రావు సొమ్మసిల్లిపడిపోయి బోరున విలపించారు. సంఘటన స్థలాన్ని స్థానిక ఎస్సై కృష్ణప్రసాద్ పరిశీలించారు. దొంగతనం జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు. దీంతో క్లూస్ టీం చేరుకొని వారి వేలిముద్రలను, ఇతర విషయాలను సేకరిస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

ఆదరించండి... మరింత అభివృద్ధి చేస్తా... : ఎమ్మెల్యే గండ్ర





నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆదరించి మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం భూపాలపల్లి మండలం గుడాడుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి సర్పంచ్ ఉడుతలక్ష్మి ఐలయ్య అధ్యక్షత వహించగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతితో కలిసి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గతంలో ఉండే పాలనకు, నేడు కేసీఆర్ పాలన పట్ల ప్రజలకు అవగాహన కలిగి ఉండాలన్నారు. స్వరాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజల్లో సానుకూల స్పందన, పూర్తి విశ్వాసం ఉందన్నారు. రైతులకు రైతు బంధు,రైతు భీమా,ఉచితంగా 24గంటల విద్యుత్తు, అందుబాటులో ఎరువులు,గిట్టుబాటు ధరలు, కేంద్రం సహకారం ఇవ్వకపోయినా రైతు కేంద్రాలలో వడ్లకోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. గతంలో 200 ఉన్న ప్రభుత్వ ఆశ్రమ పాటశాలలను, విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ 1000పై చిలుకు గురుకుల ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో అదనపు తరగతి గదులు,లాబ్ రూంలు,విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం, ఉదయం అల్పాహారం, కార్పొరేట్ స్థాయి పాఠశాలకు ధీటుగా పాఠశాలలను తీర్చిదిద్దుతున్నట్టు తెలిపారు. గుడాడ్‌పల్లి గ్రామంలో గతంలో ఏ ఎన్నిక జరిగిన బీఆర్ఎస్‌కు అత్యధిక మెజారిటీ లభించిందని గుర్తు చేశారు. ఇప్పుడు గతంలో కంటే ఎక్కువ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

గండ్ర దంపతులకు సన్మానం

తమ గ్రామంనుంచే ఎన్నిక ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర దంపతులకు జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కల్లెపు శోభ రఘుపతిరావు దంపతులు నూతన వస్త్రాలు బహూకరించి సన్మానించారు. అనంతరం గుడాడ్ పల్లిలో పార్టీ అభిమాని ఇంటిలో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ మండల లావణ్య విద్య సాగర్ రెడ్డి,ఎంపీటీసీ పాటురి సంధ్య ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో మీడియా సెంటర్... ప్రారంభం



నవతెలంగాణ- ములుగు

భారత ఎన్నికల సంఘం అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ ఆవరణలోని జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ భవనంలో మీడియా సెంటర్, ఎంసీఎంసీ సెల్‌ను, కలెక్టరేట్ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ కంప్లైంట్ మానిటరింగ్ సెంటర్, కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు. అనంతరం అధికారులకు తగు సూచ నలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డీ గోపాల్, డీఎస్ వెంకన్న, డీపీఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ ఏవో ప్రసాద్, ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్, ఈడీ ఎం దేవేందర్, డీటీలు, తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంతోనే..

- జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే జయరాంరెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మానసిక ఆరోగ్యం బాగుంటేనే శరీరం కూడా బాగుంటుందని జయశంకర్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె జయరాంరెడ్డి అన్నారు. మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగ ళవారం జిల్లా కేంద్రంలోని చైతన్య డిగ్రీ అండ్ పీజీ మహిళా కాలేజీలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. విశిష్ట అతిధిగా ఆయన పాల్గొని మాట్లా డారు. మహిళలు వారి మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లాలో ఎవరికి ఆపద సంభవించినా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అండగా ఉంటుందని తెలిపారు. కాలేజీ విద్యార్థులు బైకులు వాడకం ఎక్కువ అయిందని, అందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు.

ప్రత్యేక చర్యలు తీసుకోవాలి : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-వెంకటాపురం

సీజనల్ వ్యాధులు జ్వరం, డెంగ్యూ, మలేరియా బారిన పడక ముందే దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య అన్నారు. మంగళవారం మండల పరిధి ఎదిర పీహెచ్‌సీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏజెన్సీ వాసులకు అందుతున్న వైద్యసేవలు వైద్యాధికారి భవ్యశ్రీని అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఆస్పత్రికి వస్తున్న రోగుల వివరాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రస్తుతం డెంగ్యూ,మలేరియా, జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంల్లో పర్యటించి గ్రామస్తులతో ముచ్చటించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమతెరలు వాడాలని తెలిపారు. నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఇటీవల అనారోగ్యంతో డైలీ వర్కర్ పూనేం రమణమ్మ మృతి చెందగా వైద్య సిబ్బందితో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. గతంలో వైద్యం కోసం స్వయంగా రూ.30,000 అందజేశారు. ఇప్పుడు కుటుంబానికి రూ.50,000 అందించి అండగా ఉంటానని హామీ నిచ్చారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్ఓ క్రాంతికుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్, పీఎఎస్ ఎం యాకలక్ష్మి, వైద్య సిబ్బందికి పాల్గొన్నారు.



అభివృద్ధిని చూసే చేరికలు : బడె నాగజ్యోతి

నవతెలంగాణ- ములుగు

అభివృద్ధిని చూసి ఆకర్షితులై చాలామంది ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మంగళవారం గుడే ప్వాడ్ లోని ఎస్ఎస్ఆర్ హోటల్‌లో ఆమె ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎస్ఎస్ తాడ్వాయి మండలానికి చెందిన కాంగ్రెస్ సింగిల్ విండో డైరెక్టర్ పాలకుర్తి రజిత రవీందర్, కాటాపూర్ గ్రామ బీజేపీకి చెందిన 1వ వార్డు సభ్యులు ముత్యాల సతీష్‌కు కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ములుగు జిల్లా ఏటూరూనాగారాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తు జీవో జారీ చేయడం ఫైర్ స్టేషన్ మంజూరు చేయడం, తదితర ప్రజాకర్షక పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్ లొ చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, తాడ్వాయి మాజీ జెడ్పీటీసీ రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమ్మె విరమణ

నవతెలంగాణ -ములుగు

గత నెల 25 నుండి రాష్ట్ర వ్యాప్తంగా 28వేలమంది ఆశా వర్కర్స్ సమ్మె చేస్తున్నారు. ఈనెల 9న చలో ఆరోగ్యశాఖ కమిషనర్ ఆఫీస్ ముట్టడి సందర్భంగా ఆరోగ్యశాఖ డైరెక్టర్ శ్రీనివాస్ ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపారు. పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని ఇతర సమస్యల పరిష్కారం కొరకు ముగ్గురు ఐఏఎస్‌లతో కూడిన కమిటీ వేస్తామని, అందులో యూనియన్ నుండి ఒకరిని తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు. కాగా మంగళవారం రాయినిగూడెం పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ రవీందర్‌కు సమ్మె విరమణ పత్రం ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్, చుంచు మంజుల అందించారు. కమిషనర్ డైరెక్టర్ హామీతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు తెలిపారు. జిల్లా లో ఉన్న 15 పీహెచ్‌సీల మెడికల్ ఆఫీసర్స్‌కు ఆశా యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆశాలు సమ్మె విరమణ పత్రాలు ఇచ్చినట్టు తెలిపారు. 15 రోజులపాటు ఆశా లు న్యాయమైన సమస్యల కోసం చేసిన ఉద్యమాలకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సరిత, ఈశ్వరి రమాదేవి, జ్యోష్ణ, రమ, రజిత, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

ములుగు ఎమ్మెల్యే సీతక్క





నవతెలంగాణ- ములుగు

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. మంగళవారం ములుగు మండలం జాకారం గ్రామంలో నిర్వహించిన గడప గడపకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్యక్రమంలో సీతక్క మాట్లాడారు. పేదోళ్లకు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అధికారం లోకొచ్చేందుకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల రూ.2500, రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా, ఏటా రైతులకు కౌలు రైతులకు ఎకరానికి రూ.15 వేలు పెట్టుబడి సహాయం, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు, సంవత్సరానికి 500 రూపాయలు వరి పంటకు పంట బోనస్, తదితర వాటితోపాటు ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, యువ వికాసం పథకం కింద విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, చేయూత పథకం కింద 4వేల రూపాయలు వృద్ధులకు నెలవారి పింఛన్లు, 10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా అందుబాటులోకి తెస్తామని అన్నారు. అనంతరం జాకారం గ్రామానికి చెందిన 70 మంది మహిళలు 30మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు.

టూరిస్ట్ లు వస్తుంటారు... పోతుంటారు

టూరిస్ట్‌లు వస్తుంటారు పోతుంటారని, తాను ప్రజల మనిషినని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. వెంకటాపూర్ మండలం నల్లగుంట ఎస్సీ వాడకు చెందిన సుమారు 130 మంది, గాంపోగాని పల్లి గ్రామానికి చెందిన 90 మంది, లక్ష్మీ దేవి పేట గ్రామానికి చెందిన 10మందికి మంగళవారం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తనను ఓడించడానికి బీఆర్ఎస్ నాయకులు డబ్బు సంచులతో వస్తున్నారని ఆరోపించారు. 10 యేండ్లుగా కనబడని వారు ఎన్నికల వేల వస్తున్నారని అన్నారు. డబ్బులు ఇచ్చి ఓట్లు దండుకునేందుకు వస్తున్న నాయకులకు కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు.

సీతక్కవెంట టీపీసీసీ సభ్యులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జయ పాల్ రెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్, మాజీ సహకార సంఘం చైర్మన్ పాపారావు, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి, గ్రామ కమిటీ అధ్యక్షులు ఎండీ లాల్ పాషా, గుండ భిక్షపతి, ములుగు పట్టణ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏళ్ళవుల అశోక్, మాజీ సర్పంచ్ నల్లెల ఆనందం, గుగులోత్ రవి సహకార సంఘం డైరెక్టర్ ముప్పిడి భాగ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి, మండల అధ్యక్షులు చెన్నోజూ సూర్య నారాయణ, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు విరేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రభాకర్, ఎంపీటీసీ భాస్కర్, సర్పంచ్ సుమన్, జిల్లా అధికార ప్రతినిది రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుమార్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీను, యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సుమన్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి, సహకార సంఘం వైస్ చైర్మన్ రాజేందర్, తదితరులు ఉన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మంగపేట : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే సీతక్క కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని రాజుపేట గ్రామం లో ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పొట్రూ సమ్మ య్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీతక్క మాట్లాడారు. ఎన్ని రాజకీయ గిమ్మిక్కులు చేసిన అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అధికారంలోకి రాగానే మండలంలోని రాజుపేట గ్రామాన్ని మండలంగా ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు పూజారి సురేందర్ బాబు, హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ జిల్లా చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి ఇస్సార్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా సెక్రటరీ తూడి భగవాన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి గౌస్ పాషా, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటబోయిన నరసింహారావు, మండల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ గణపురం మండల అధ్యక్షుడిగా కరుణాకర్ రెడ్డి

నవతెలంగాణ-గణపురం

బీఆర్ఎస్ గణపురం మండలం అధ్యక్షుడిగా మోతే కరుణాకర్ రెడ్డిని నియమించినట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిరెడ్డి తెలిపారు. మంగళవారం బీఆర్ఎస్ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా తనని అధ్యక్షునిగా నియమించిన గండ్ర జ్యోతి రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యేష్య గండ్ర వెంకటరమణారెడ్డికి కరుణాకర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, కర్కపల్లి సర్పంచ్ పొట్ల నగేష్, అప్పయ్యపల్లి సర్పంచ్ ఐలోని శశిరేఖ రామచంద్రారెడ్డి, ఎంపీటీసీలు మోటపోతుల శివశంకర్ గౌడ్, మంద అశోక్ రెడ్డి, సరస్వతి శ్రీనివాస్, మండల నాయకులు కుమారస్వామి పాల్గొన్నారు

విద్యుద్ఘాతానికి గురై మిర్చి రైతు మృతి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



మృతుడు రమేష్ (ఫైల్ ఫోటో)

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రాంనగర్ గ్రామానికి చెందిన గార రమేష్ (40) అనే మిర్చిరైతు విద్యుదాఘాతానికి గురై మంగళవారం మృతిచెందాడు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. రైతు రమేష్ తన ఇంటి వెనుకాల ఉన్న రెండు ఎకరాల భూమిలో మిర్చి తోట వేశాడు. కొన్ని రోజులుగా ఎండలు విపరీతంగా మండుతుండడంతో రాత్రి సమయంలో తన మిర్చి తోటకు తడికట్టడానికై వెళ్లాడు. విద్యుత్ మోటార్‌ను ఆన్ చేయడానికి స్టార్టర్‌ను ముట్టుకోవడంతో విద్యుత్‌షాక్ గురై కిందపడిపోయాడు. ఎంతకు తిరిగి ఇంటికి రాకపోవడంతో తన భార్య సుజాత కరెంటు మోటారు వద్దకు వెళ్లి చూడగా భర్త కిందపడిపోయి ఉన్నా డు. హుటాహుటిన రమేష్‌ను ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రికి తరలిం చారు. వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించగా రమేష్ అప్పటికే మృతిచెంది నట్లు వైద్యులు గమనించి విషయాన్ని భార్య, బంధువులకు తెలిపారు. దాంతో ఆ కుటుంబంలో, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

పట్టా భూములతో సమాన హక్కులు కల్పించాలి

ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు ఎంపీపీ వినతి



నవతెలంగాణ-మల్హర్‌రావు

పేద ప్రజలకు ప్రభుత్వం పంపిణీ చేసిన లావని, సీలింగ్ పట్టా భూములను పట్టా భూములతో సమానంగా హక్కులు కల్పించేలా తెలంగాణ కాంగ్రెస్ మేనిపేస్టోలో చేర్చాలని ఎంపీపీ చింతలపల్లి మలహాల్‌రావు మంగళవారం జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ మేనిపేస్టో చైర్మన్,ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబుకు వినపత్రం అందజేశారు. నిరుపేదలైన బిసి,ఎస్సి,ఎస్టీ లు వ్యవసాయం చేసుకొని జీవించడానికి ప్రభుత్వం పంపిణీ చేసిన లావని, సీలింగ్ భూములకు పట్టాలు ఇవ్వడం జరిగింది కానీ బ్యాంకుల్లో పంట రుణాలు ఇవ్వడం లేదన్నారు. బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడంతో ప్రయివేటు వ్యాపారుల వద్ద వడ్డీలకు పెట్టుబడులు తెచ్చి అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లావని,సీలింగ్ భూములకు పట్టా భూములతో సమాన హక్కులు కల్పించేలా కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు.

జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికైన విద్యార్థులు

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని ఏఎస్ఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థినిలు జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రధానాచార్యులు గూళ్ల వెంకటయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటయ్య మాట్లాడుతూ 2023 ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన బండారు మరియ, గుర్రాల హేమలత, దంతేనపల్లి మానస, కుంచం రూపకల, గుమ్మడాల నీలిమ, గుడ్డేటి అఖిలలు ప్రతి సవంత్సరం కేంద్ర విద్యాశాఖ అందించే జాతీయ ప్రతిభా ఉపకార వేతనాలకు ఎంపికైనట్లు వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులకు ప్రతి సవంత్సరం పదివేల రూపాయల చొప్పున డిగ్రీ స్థాయిలో మూడు సవంత్సరాలు, పీజీ స్థాయిలో రెండు సంవత్సరాలు మొత్తం ఐదు సంవత్సరాలు ఈ ఉపకార వేతనం అందనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు ఎం.సంతోష్ కుమార్, వై.రేణుకాదేవి, జె.జ్యోతిర్మయి, ఎం లక్ష్మణ, పాగి. అనిల్ కుమార్, జె.రవీంద్రనాయక్, బి. శ్రీనివాస్, ఎం.చిరంజీవి, బి.రాజు, ఎస్. వైష్ణవి, ఎస్. వందన పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలి

సీ విజిల్ ఆప్‌పై విస్తత ప్రచారం కల్పించాలి

జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

భారత ఎన్నికల కమిషన్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినందున ఎన్నికల ప్రవర్తన నియమాలని ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం జిల్లా సమీకత కార్యాలయ భవనం సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, ఎస్పీ పుల కరుణాకర్‌తో కలిసి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై ప్రెస్ మీట్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ , ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ... భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ నవంబర్ 3న వస్తుందని, నవంబర్ 3 నుంచి నవంబర్ 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నవంబర్ 13 వరకు నామినేషన్ల స్క్రూటిని నవంబర్ 15 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని అన్నారు. నవంబర్ 30న పోలింగ్, డిసెంబర్ 3న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. జిల్లాలో 2వ ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరిచూసుకోవాలన్నారు. జాబితాలో పేరు లేని వారు అక్టోబర్ 30 వరకు ఓటరు గా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 317 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్‌కు రెండు కిలోమీటర్ల రేడియస్‌లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. అవసరమైన మేర బ్యాలెట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లు వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమిషన్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిస్తుందని అన్నారు. మతం, కులం ,ప్రాంతం పై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం బెదిరింపులకు చేయడం తప్పుడు ప్రచారాలు చేయడం పై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీలకు నాయకులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు మసీదులు చర్చిలు ప్రార్థన స్థలాలు ఉండవద్దని, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఉండవద్దని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు సర్వే సర్వేలయన్స్ బందాలను, ప్లైయింగ్ స్క్వాడ్ బందాలను, వీడియో సర్వేలెన్సు బందాలను, ఎంసీఎంసీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామనిఅన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పై ఫిర్యాదులను ప్రజల 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సివిజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. కలెక్టరేట్లో ఫిర్యాదుల స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, సి విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు , అధికారులు క్షేతస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తిస్థాయిలో తొలగిస్తామని తెలిపారు. జిల్లాలో కరపత్రాలు ఫ్లెక్సీలు బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చేయమన్నారు వారి ఫోన్ నెంబర్, ఎన్ని ప్రతులు ప్రింట్ చేశారు వంటి వివరాలు తప్పనిసరిగా పేర్కొనాలని , ఈ అంశాన్ని అన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు సమాచారం అందించామని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 123 125 ప్రకారం అభ్యర్థులకు 6 సంవత్సరాలు నిషేదం, రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేసే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎస్పీ పుల కరుణాకర్ మాట్లాడుతూ.... సామాజిక మాధ్యమాలలో ఫేక్ న్యూస్ ప్రచారం చేయవద్దని, మతాన్ని గాని పాంతాన్ని గాని వ్యక్తిని గాని కించపరిచే వ్యాఖ్యలు చేయవద్దని, ఇలాంటి ప్రచారాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, డిపిఆర్‌ఓ శ్రీధర్, పాత్రికేయులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎలక్షన్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.



డబుల్ బెడ్ రూమ్ పంపిణీలో అవకతవకలు

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావతు దేవన్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ పంపిణీలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవాన్ ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...భూపాలపల్లి మున్సిపాలిటీలో ఎంతోమంది నిరుపేదలు ఉన్నప్పటికీ అర్హులైన నిరుపేదలకు కాకుండా ఇండ్లు ఉన్న యజమానులకు డబుల్ బెడ్ రూమ్లు కేటాయించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. 150 నుండి 200 మంది వరకు ఒక్కొక్కరి వద్ద ఇల్లు ఉన్న యజమానుల దగ్గర నుండి ఒక లక్ష 50 వేల నుండి రెండు లక్షల వరకు దండుకొని అసలు ఇల్లు లేని వారికి నిరుపేద లబ్ధిదారులకు న్యాయం జరగకుండా ఇండ్లు ఉన్న వారికే ఇవ్వడం జరిగిందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి నిరుపేద కుటుంబాలకు ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వకుంటే పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్,అంబాల శ్రీను ఎం ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్,పోనకంటి శ్రీనివాస్,ఫాజిల్,వెంకీ యాదవ్,నోముల నారాయణ, పద్మ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో రిటైర్డ్ టీచర్ మృతి

అంత్యక్రియలకు హాజరైన ప్రముఖులు



నవతెలంగాణ- తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో అనారోగ్యంతో రిటైర్డ్ టీచర్ బంగారు సూర్యనారాయణ మృతి చెందారు. తాడ్వాయి మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీకి చెందిన రిటైర్డ్ టీచర్ బంగారు సూర్యనారాయణ (బిఎస్ నారాయణ)అనే విశ్రాంత ఉపాధ్యాయుడు అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మతి చెందారు. సూర్యనారాయణ అంత్యక్రియలు మంగళవారం మండల కేంద్రంలో ఆయన నివాసంలో నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, బంధుమిత్రులు హాజరై పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

అంత్యక్రియలకు హాజరైన ప్రముఖులు

మండల కేంద్రంలో విశ్రాంత ఉపాధ్యాయుడు బంగారు సూర్యనారాయణ (బి ఎస్ నారాయణ) అంత్యక్రియలు మంగళవారం ఆయన స్వగ్రామమైన తాడ్వాయి మండల కేంద్రంలో నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమారి లక్ష్మణ్ బాబు, జీసిసి డైరెక్టర్ పులుసం పురుషోత్తం, ఉత్సవ కమిటీ చైర్మన్ శివయ్య, మేడం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ లు రేగ నరసయ్య, నాలి కన్నయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పోలెబోయిన సజన, సామాజిక న్యాయవేదిక ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎట్టి వెంకన్న, సామాజిక న్యాయవేదిక జిల్లా మహిళా అధ్యక్షురాలు, ములుగు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి టికెట్ కు అప్లై చేసిన అభ్యర్థి మడే పూర్ణిమ, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు కొర్నెబెల్లి నారాయణ, టీఎస్ యుటిఎఫ్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఈసం బుచ్చయ్య, పాయం గోపాల్, యాలం ఆదినారాయణ, వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

15న బీసీ రాష్ట్రస్థాయి విస్తత సమావేశం

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఈ నెల 15న బీసీ రాష్ట్ర స్థాయి విస్తత సమావేశం ఉంటుందని, బీసీలు విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంఘం భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి విజయగిరి సమ్మయ్య పిలుపునిచ్చారు. మంగళవారం కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో మాట్లాడారు. తెలంగాణలో బీసీ కులగననలో కులగనగన, మహిళా రిజర్వేషన్ తో పాటు చట్టసభలో 63శాతం సీట్లు కేటాయించాలని,ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు తమ మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. బీసీల ఓట్లతో గెలిచిన తర్వాత రాజకీయ పార్టీలు బీసీలను అనగదొక్కుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల పట్ల మొండి వైఖరి వహిస్తోందన్నారు. చట్టసభలో రిజర్వేషన్లు, విద్యా, ఉద్యోగ,ఆర్థిక,రాజకీయపరంగా బీసీలకు న్యాయం జరగడం లేదన్నారు. ఇప్పటికైనా బీసీలు ఐఖ్యతతో రాజ్యాధికారం కోసం తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా ప్రజలకు ఊహించని బహుమానాలు

దశాబ్దాలుగా కాని పనులు అసెంబ్లీ నేపథ్యంలో మంజూరు

వరాల జల్లులో మునిగిపోతున్న ములుగు జిల్లా ప్రజలు

నవతెలంగాణ- ములుగు

ఎన్నికల పుణ్యమా అని ములుగు జిల్లా ప్రజలకు ఊహించని బహుమానాలు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ప్రజలకు అందాయి. దశాబ్దాలుగా అన్ని రంగాల్లో వెనుకబాటు తనానికి గురవుతూ ప్రభుత్వ చిన్నచూపుకు తామెందుకు బలవుతున్నాము అంటూ తమలో తాము విమర్శించుకునే స్థితిలో ఉన్న జిల్లా ప్రజలకు ఒక్కసారిగా వరాల జల్లులు ములుగు జిల్లా ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేశాయి. ములుగును జిల్లాగా ప్రకటించడంతో పాటుగా ఒక్కొక్కటిగా ములుగు జిల్లా అభివద్ధిలో భాగంగా వచ్చి చేరుతున్నాయి. ఇందులో భాగంగానే జిల్లాకు మెడికల్ కాలేజ్ మంజూరు, కావడం సమ్మక్క సారలమ్మ పేరుతో కేంద్ర ప్రభుత్వం గిరిజన యూనివర్సిటీ కోసం 900 కోట్లు మంజూరు చేయడం, దీనితో పాటు మల్లంపల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటించడం, ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయడం, ఏటూరునాగారంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయడం తదితర దశాబ్దాల కాలం పాటు పేరుకుపోయిన సమస్యలను ఒక్కసారిగా తీర్చేయడంతో ములుగు జిల్లా ప్రజలకు హర్ష వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలోనే ములుగు జిల్లా ప్రజలకు ఊహించని బహుమానాలు దక్కినప్పటికీ ఎట్టకేలకు ప్రజలకు పూర్తి ప్రయోజనాలు కలిగేలా ప్రభుత్వం ముందడుగు వేయడం జిల్లా ప్రజలు హర్షించదగ్గ పరిణామం.

వంట కార్మికుల సమ్మె కొనసాగుతుంది



నవతెలంగాణ -ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని పోస్టాఫీసు సెంటర్‌లో వంట కార్మికుల సమ్మె 21వ రోజు మంగళవారం కొనసాగింది. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ పాల్గొని మాట్లాడారు. నేటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. పెంచిన వేతనాలను విడుదల చేసిమంటూ చేతులు దులుపుకుంటే సరిపోదన్నారు. ఆ వేతనాలు ముఖ్యమంత్రి ప్రకటించిన 2022 ఫిబ్రవరి నుండి ఏరియర్స్ తో సహా కార్మికుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. 5నెలల నుండి వంట బిల్లులు, కోడిగుడ్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా జమ చేసేవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. అల్పాహారం కార్యక్రమం ప్రారంభం చేయడం హర్షణీయమని, కానీ వంట కార్మికులకు సరుకులు,గ్యాసు,వంట పాత్రలు అందించి కనీస వేతనం నెలకు రూ.26000 అందిస్తేనే అల్పాహారం అందించడం సాధ్యమని అన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి సరుకులు కోడిగుడ్లు గ్యాస్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు. అలా వీలుగాని పక్షంలో ప్రతి విద్యార్థికి రూ 25 మెస్ చార్జీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బండి నర్సయ్య, ముత్యాల రాజు, జేరిపోతుల పైడిబాబు, సంఘం జిల్లా అధ్యక్షురాలు సామల రమ, ప్రధాన కార్యదర్శి గున్నాల రాజకుమారి, పోరెడ్డి ప్రమీల, జనగాం శోభ, ఫర్వీణ, ఉమాదేవి, మజ్జెం సరోజన, ఆసరి లక్ష్మీ, కొత్త కనుకలక్ష్మి, స్వరూప, పోశమ్మ,రవీంద్ర, శ్రీనివాస్, సునిత పాల్గొన్నారు.

శిక్షణ తరగతులు పునర్ ప్రారంబించేలా చూడాలి

ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్



నవతెలంగాణ-మల్హర్‌రావు.

పదేళ్ల క్రితం నిలిసిపోయిన ఆర్ఎంపీ,పిఎంపి పారా మెడికల్ శిక్షణ తరగతులను పున:ప్రారంబించేలా చూడాలని, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిపేస్టో లో చేర్చాలని మంగళవారం తెలంగాణ ఆర్ఎంపీ,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, మండల నాయకులు బండి సుధాకర్,వొన్న తిరుపతి రావు ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిపేస్టో చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు ఉమ్మడి రాష్ట్రంలో ఆర్ఎంపీ,పిఎంపిల సేవలను ప్రథమంగా వైఎస్ఆర్ గుర్తించి పారా మెడికల్ శిక్షణ తరగతులు ప్రారంభించినట్లుగా తెలిపారు. వైఎస్ఆర్ మరణించిన తరువాత శిక్షణ తరగతులు నిలిచిపోయాయన్నారు.2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో భాగంగా సిఎం కేసీఆర్‌కు పారా మెడికల్ శిక్షణ తరగతులు పునబీప్రారంభించాలని,శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికేట్స్ అందజేయాలని ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిపిస్టో పారా మెడికల్ శిక్షణ కార్యక్రమాన్ని చేర్చి ఆర్ఎంపీలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇందుకు శ్రీదర్ బాబు సానుకూలంగా స్పందించినట్లుగా చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల



నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మండల కేంద్రమైన తాడిచెర్లలోని వార్డు సభ్యుడు బండి స్వామి తల్లి బండి అంకమ్మ తోపాటు వళ్లెంకుంట గ్రామంలో పలువురు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మంగళవారం బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు, డీసీసీ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి,ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొండ రాజమ్మ,వార్డు సభ్యుడు సది,నాయకులు కేశారపు చెంద్రయ్య, అశోక్ రావు,రాజా సమ్మయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు.....

అయిలీ మారుతి ఉదారత...



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని చదువు మధ్యలో మానేసిన నిరుపేద 15 మంది విద్యార్థులకు మంగళవారం జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఓపెన్ టెన్త్ ఎగ్జామ్ ఫీజు కట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారు భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలని అన్నారు. చదువు తోనే పేదరికం నిర్మూలించొచ్చని అన్నారు. ఎవరైనా ఆర్థిక ఇబ్బందులతో బాధపడే విద్యార్థులు ఉంటే తమ ఫౌండేషన్‌ను ఆశ్రయించొచ్చని అన్నారు. ఆయన వెంట ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

యూత్ సభ్యుల చేయూత



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన లక్ష్మీపురం సమ్మయ్య ఇటీవలే మతి చెందాడు. మంగళవారం బాధిత కుటుంబానికి వినాయక ఉత్సవ కమిటీ యూత్ క్లబ్ అంగడి బజార్ సభ్యులు బియ్యం పంపిణీ చేసి చేయూతనిచ్చారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహాదేవపూర్

కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ మండల ప్రధాన కార్యదర్శులుగా జడి శివరామకష్ణ, కుమ్మరి మల్లయ్య, మండల కార్యదర్శిగా పుతల మహేష్‌ను ఎన్నుకున్నారు. మంగళవారం వారికి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు నియామక పత్రాలు అందజేశారు. ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు, యువనేత శ్రీను బాబు, భూపాల పల్లి ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు దండు రమేష్ మంథని నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షులు మంథని సత్యం ఆదేశాల మేరకు వారిని నియమించారు. మండల కార్యదర్శి గా పుతాల మహేష్‌ను నియమించారు.పార్టీ బలోపేతం చేసే విధంగా కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహాదేపూర్ మండల ప్రెసిడెంట్ అక్బర్ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి చెకుర్తి చంకరయ్య, మహాదేవపూర్ యూత్ టౌన్ అధ్యక్షులు నయీమ్,యూత్ నాయకులు సోహల్ పాల్గొన్నారు.

ఎస్టీ కాలనీలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 24 మందిని పరీక్షించి ఇద్దరి రక్త నమూనాలు సేకరించి మలేరియా రాపిడ్ టెస్టలు చేశారు. అనంతరం వివిధ అనారోగ్య సమస్యలు కలిగిన వారందరికీ మందులు పంపిణీ చేశారు. పరిసరాల పరిశుభ్రత, దోమలు నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇమ్రాన్, ,హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఏఎస్ఎం వెంకటమ్మ ప్రజలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సునిల్ రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

బీజేపీ రాష్ట్ర నాయకులు, మంథిని నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి చంద్రపట్ల సునీల్‌రెడ్డి మంగళవారం మండలంలో తాడిచెర్ల, ఎష్లపల్లి,మల్లారం, చిన్నతూండ్ల గ్రామాల్లో విస్తతంగా పర్యటించారు.ఇటీవల అనారోగ్యంతో మరణించిన పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్‌చార్జి మోహన్‌రావు, మండల అధ్యక్షుడు ముడుతనపల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులు రాగం సతీష్ యాదవ్, నేరేడుకొమ్మ సుగుణాకర్ రావు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు గంగాధరి సమ్మయ్య, కార్యదర్శి ఊట్నూరి శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారాణకు చర్యలు తీసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్



నవతెలంగాణ-మహాదేవ్‌పూర్


రైతులు మిర్చి, పత్తి పంటల్లో తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మిరప, పత్తి పంటలో తెగుళ్ల నివారణకు వ్యవసాయ అధికారుల సూచనల మేరు మందులు పిచికారి చేయాలన్నారు.

కాన్షీరాం వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు విశారధన్ మహరాజ్ ఆదేశాల మేరకు మంగళవారం మండలకేంద్రంలో డీఎస్‌పీ మండల కమిటీ ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికార పితామహుడు కాన్షీరాం 17వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాన్షీరాం చిత్రపటానికి జిల్లా ప్రచార కమిటీ సభ్యులు మంద రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాన్షీరాం అడుగుజాడల్లోనే ధర్మ సమాజ్ పార్టీ నడుస్తుందని ఆయన కలలు కన్నా బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల స్వరాజ్యాన్ని స్థాపించడం కోసమే ధర్మ సమాజ్ పార్టీ పనిచేస్తుందన్నారు.దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజలందరినీ ఏకం చేసి చట్ట సభలోకి పంపి పేద ప్రజలకు రాజ్యాధికారమనే ఆయుధాన్ని అందించిన మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆ ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల ప్రచార కమిటీ సభ్యులు జన్నే లక్ష్మణ్, దూడపాక శ్రీకష్ణ, రేణికుంట్ల రాజు, కీర్తి మహేందర్, అజయ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఆదుకోండి..బాధితుడి వేడుకోలు





నవతెలంగాణ -మహాముత్తారం

ఆపదలో ఉన్నాను సాయం చేసి ఆదుకోవాలని మహా ముత్తా రం గ్రామానికి చెందిన పుల్లు నాయక్ కొడుకు అజ్మీరా భాస్కర్ నాయక్ వేడుకుంటున్నాడు. వారం రోజుల నుండి డెంగ్యూ వ్యాధి తీవ్ర తరం ఎక్కువ కావడంతో హైదరాబాద్ సోమాజిగూడ, యశోద హాస్పిటల్ లో ప్రాణాపాయ స్థితిలో, వెంటిలేటర్ పై ఉన్నాడు. ఒక్క రోజుకు రూ.2లక్షల రూపాయల ఖర్చు అవుతున్నది. ఇప్పటివరకు 10 లక్షల రూపాయల ఖర్చు అయింది. ఇద్దరు చిన్నారులు ,భార్య శోకసముద్రంలో ఉన్నారు. మరో రూ.10 లక్షలు అయితే బతికే అవకాశాలు ఉన్నట్టు బాధితులు తెలిపారు. నిరుపేద కుటుంబం ఆర్థిక భారం భరించలేని పరిస్థితిలో ఆసరా కోసం భాస్కర్ నాయక్ భార్య అజ్మీర అశ్విని ఎదురు చూస్తోంది. దాతలు స్పందించి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వేడుకుంటోంది. దాతలు అజ్మీర రవీందర్ (టీచర్) 9505070927లో సంప్రదించాలని కోరుతోంది.

యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ- తాడ్వాయి

మందుకు బానిసై మద్యం తాగిన మైకంలో పురుగుల మందు సేవించి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ములుగు జిల్లా తాడ్వాయి మండల పరిధి కాటాపూర్ గ్రామంలో జరిగింది. ఎస్సై ఓంకార్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. కాటాపూర్ గ్రామానికి చెందిన వేడిశెట్టి కిరణ్(20) చిన్నతనంలోనే మందుకు బానిసయ్యాడు. ప్రతిరోజు మద్యం సేవిస్తూ తల్లిదండ్రుల మాటలు వినకుండా తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను బెదిరించుకుంటూ తిరిగేవాడు. మద్యం మత్తులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



నాయకులు సమన్వయంతో ఉండాలి : సీఐ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆయా పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ఉండాలని సీఐ మండల రాజు తెలిపారు. మంగళవారం ఏటూ రునాగారం మండలంలోని ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలతో సీఐ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఎన్నికల కోడ్ ను అమలు చేసినందున ఎన్నికలను స్వేచ్ఛాయిత వాతావరణంలో ప్రశాంతంగా కొనసాగేలా జాగ్రత్త వహించాలన్నారు. భారత ఎన్నికల చట్టాలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలోకి 'భగవాన్ రెడ్డి'

నవతెలంగాణ - ములుగు

జిల్లా టాటా మ్యాజిక్ సంఘం అధ్యక్షులు భగవాన్ రెడ్డి గంట భగవాన్ రెడ్డి,రేపక దేవదాసు లు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ అధ్యక్షతన మాజీ మార్కెట్ చైర్మన్ అజ్మీర ప్రహ్లాద్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా టాటా మ్యాజిక్ యూనియన్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంట భగవాన్ రెడ్డి, రేపక దేవదాసుకు బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ గెలవడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని అన్నారు. ఐటిడిఏకు ఇచ్చే నిధులు కేంద్రం లో ఉన్న బిజెపి 90 శాతం ఇస్తుందని అన్నారు. నియోజక వర్గంలో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ, తెలంగాణ పాలసీ అండ్ రీసెర్చ్ ఇన్చార్జి భూక్య రాజు నాయక్, జిల్లా నాయకులు ఆలే శోభన్, గట్టు మహేందర్, గట్ల శ్రీనివాస్ రెడ్డి, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతి రెడ్డి రాకేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వాల్ రైటింగ్స్, పోస్టర్లు తొలగింపు

నవతెలంగాణ-మంగపేట

ఎలక్షన్ కమీషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి కోడ్ విధించడంతో మండలంలోని పలు గ్రామాల్లో ఉన్నతాధికారుల ఆదేశాను సారం పంచాయతీ కార్మికులు పలు పార్టీలకు చెందిన జెండాలను,గోడలపై రాతలను, వాల్ పోస్టర్లను, ఫ్లెక్సీలను తొలగించారు.

కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం మండల ప్రధానకార్యదర్శిగా కుమ్మరి మల్లయ్య



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంఎడపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి మల్లయ్య ను మండల కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించారు. మంగళవారం మంథని ఎమ్మెల్యే డి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దండు రమేష్, నియోజకవర్గ అధ్యక్షులు సూచన మేరకు మహదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోటా రాజబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్ సూచన మేరకు నియమించినట్లు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు ప్రకటనలో తెలిపారు.

పకడ్బందిగా అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

భారత ఎన్నికల కమీషన్ సూచించిన నిబంధనల ప్రకారం పకడ్బందీగా జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ రెవెన్యూ డి వేణు గోపాల్తో కలిసి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై ప్రెస్ మీట్ నిర్వహించి జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ నవంబర్ 3న వస్తుందని, నవంబర్ 3 నుంచి నవంబర్ 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నవంబర్ 13 వరకు నామినేషన్ల స్క్రూటినీ, నవంబర్ 15 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, నవంబర్ 30న పోలింగ్, డిసెంబర్ 3న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ములుగు నియోజక వర్గం లో 2వ ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం 2 లక్షల 20 వేల 886 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు అక్టోబర్ 30 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 303 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. అవసరమైన మేర బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు.



రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించు కునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అంది స్తామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు సంబంధిత కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదుల స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, సి -విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు. అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. డిపిఆర్ఓ రఫీక్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్,ఎలక్షన్ సెల్ డీటీలు విజయ్ కుమార్, అనిస్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

పకడ్బందీగా అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కోసం అధికా రులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐటిడిఏపిఓ అంకిత్, అదనపు కలెక్టర్ డి వేణు గోపాల్తో కలిసి సెక్టార్ అధికారులు, ఎంసిసి అధికారులు, ఎంపిడి ఓలు, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్, వీడియో సర్వెలెన్స్, వీడియో వ్యూయింగ్, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్, అకౌంటింగ్ టీమ్ అధికారుల కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయరాదని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడం పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించవద్దని తెలిపారు. మనకు వచ్చే ఫిర్యాదులపై నిర్ణీత సమయంలోపు చర్యలు తీసుకోవాలని అన్నారు. డిసిఓ సర్దార్ సింగ్, డిసిఎస్ఓ అరవింద్ రెడ్డి, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఎంపిడిఓ లు ఎక్బల్, ప్రవీణ్, శ్రీనివాస్, ఎలక్షన్ సెల్ సూపర్ ఇండెంట్ సంధ్యారాణి, డిటి లు, విజయ్ కుమార్, అనిస్ ఫాతిమా, ఈడిఎం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టును ఎస్పీ తనిఖీ

నవతెలంగాణ-భూపాలపల్లి


అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రేగొండ మండలం చెన్నాపూర్ క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్ట్ ను మంగళవారం రాత్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి పుల్ల కరుణాకర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తామని, నగదు, మద్యం,పై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, రూ. 50 వేల కంటే ఎక్కువ నగదు ప్రజలు తీసుకెళ్ల వద్దని అన్నారు. ఎన్నికల నియమావళి అమల్లోకి ఉన్నందున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ జరుగుతుందన్నారు. ఎవరూ ఓటర్లను ప్రలోభపెట్టే ఏలాంటి చర్యల కు దిగవద్దని, పట్టుబడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామన్నారు. చెక్ పోస్ట్ సిబ్బంది వాహనాల తనిఖీ



పకడ్బందీగా నిర్వహించాలని, అప్రమత్త%శ%గా వ్యవహరించాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సీఐ వేణు చందర్, రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్‌తో విగ్రహాలకు ముసుగు

నవతెలంగాణ గణపురం



గణపురం మండలంలో ఉన్న వివిధ రాజకీయ పార్టీల నాయకుల విగ్రహాలకు మంగళవారం ఎన్నికల కోడ్ లో భాగంగా ముసుకులు వేశారు. అసెంబ్లీ ఎన్నికల నగర మోగడంతో ఎన్నికల కోడ్ అమలు లోకి వచ్చింది. దీంతో మండలంలో వివిధ రాజకీయ నాయకులు ఫ్లెక్సీలు. బోర్డింగులు, బ్యానర్లు, ఎంపీడీవో అరుంధతి ఆధ్వర్యంలో తీసివేశారు. మండల కేంద్రంలో ఉన్న రాజీవ్ గాంధీ, ఎన్టీ రామారావు విగ్రహాలకు ముసుగులు వేశారు.

విద్యుద్ఘాతానికి గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

నవతెలంగాణ-చిట్యాల

గత వారం రోజులు క్రితం విద్యుత్ ప్రమాదానికి గురైన వ్యక్తి ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండల కేంద్ర శివారు వెంకట్రావుపల్లి సి లో జరిగింది. మృతుడి భార్య రమాదేవి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం మండల కేంద్రానికి చెందిన మూసాపూరి రమేష్ గత వారం క్రితం తన ఇంటి స్లాబ్ పై ఉన్న/11 కేవీ విద్యుత్ వైరుకు తగలడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ శాఖకు గురై తీవ్ర గాయాల పాలయ్యాడు. శరీర భాగం కాలిపోవ డంతో చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఎంజీఎం తరలిం చారు. దీంతో చికిత్స పొందుతూ రమేష్ సోమవారం రాత్రి మరణించినట్లు పోలీస్ ఫిర్యాదులు పేర్కొంది భార్య కథనం ప్రకారం దర్యాప్తు చేసి శవ పంచినామా జరిపించినట్లు పోలీ సులు తెలిపారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువకుడు



ప్రమాదవశాత్తు మృతి చెందడంతో కుటుంబంతోపాటు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి రమేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

విద్యార్థుల ఇబ్బందులను తీర్చాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మంగపేట

పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు జాడి యుగేందర్, వి. సిద్దు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో హాజరు శాతం పెంచటానికి ప్రవేశపెట్టిన ఈ భోజన పథకం 12 రోజులుగా అందక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మధ్యాహ్నం భోజనం పెట్టక పోవడంతో పేద మధ్య తరగతి విద్యా ర్థులు ఇంట్లో నుంచి తెచ్చుకుని తినే పరిస్థితులు లేవన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి తక్షణం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలోని రాజుపేట జడ్పి పాఠశాలలో బయాలజీ మరియు ఆంగ్ల ఉపాధ్యాయులు, సౌచాలయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని అన్నారు.